జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ మంగళవారం 13, ఆగస్టు 2024



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 13, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# పరువు తీస్తున్నారు 'బాబూ'!

- బాబు కష్టం ఎమ్మెల్యేల దోపిడీతో ఆవిరి
- పార్టీ పరువు తీస్తున్న కొందరు ఎమ్మెల్యేలు
- కూటమి ఎమ్మెల్యేల కక్కుర్తి
- **క్లబ్బులతో మళ్లీ గబ్బు**
- గుంటూరులో వైసీపీ నేతతో కలసి వ్యాపారం
- ఎమ్మెల్యేల అనుమతితో క్లబ్బులు ప్రారంభం
- గుంటూరు నుంచి గోదావరి వరకూ తెరుచుకున్న అనధికార క్లబ్బులు
- సీఐల పోస్టింగులకు ముందే ఎమ్మెల్యేల లక్ష్మణరేఖ
- క్లబ్బులపై దాడులు చేయవద్దని షరతులు
- జగన్ జమానాలో క్లబ్బులపై ఉక్కుపాదం
- నాడు రేపల్లె, గుడివాడ, మాచర్లకే పరిమితం
- కూటమి ఎమ్మెల్యేల కక్కుర్తికి కళ్లెం వేయకపోతే కష్టమేనంటున్న సీనియర్లు
- సోషల్‌మీడియా ఉంది జాగ్రత్త అంటున్న కూటమి నేతలు



(మార్తి సుబ్రహ్మణ్యం)

ఒకవైపు చంద్రబాబునాయుడు.. మరో వైపు లోకేష్.. ఇంకో వైపు భువనేశ్వరి కాళ్లకు బలపాలు కట్టుకుని, మండుటెండల సెగల సెల్సియస్‌లో ప్రచారం చేసి పార్టీని అధికారంలోకి తెచ్చారు. జగన్ కుట్రతో బాబు జైలుకూ వెళ్లారు. మరోవైపు జనసేనాధిపతి పవన్ కల్యాణ్, ఎన్నికలను చావోరేవోగా తీసుకుని సుడిగాలి ప్రచారం చేశారు. వీరుకాక కూటమి విజయం కోసం తెరవెనుక కష్టపడ్డ తలలెన్నో?! వీరందరి రెక్కల కష్టంతో ఎన్డీఏ కూటమి తిరుగులేని మెజారిటీతో చరిత్ర తిరగరాసి గద్దెనెక్కింది.

అంతకుముందు సీఎంగా పనిచేసిన జగన్ వైకాపాకు కేవలం 11 స్థానాలే ఇచ్చారంటే.. గత పాలన-గత ఎమ్మెల్యేలపై ఏ స్థాయిలో ప్రజా వ్యతిరేకత గూడు కట్టుకుందో చెప్పాల్సిన పనిలేదు. బీజేపీకి ఏమాత్రం బలం లేని రాయలసీమ, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో అభ్యర్థులు వేల మెజారిటీతో గెలిచారంటే.. జగన్ వ్యతిరేక గాలి ఎంత ప్రభంజనంగా వీచిందో అర్థమవుతుంది.

మరి అంత సమిష్టి సమరంతో గద్దెనెక్కిన కూటమి ఎమ్మెల్యేలు ప్రజాతీర్పును గౌరవిస్తున్నారా?.. చంద్రబాబు - పవన్-లోకేష్ కష్టానికి విలువిచ్చి పార్టీని పదికాలం అధికారంలో ఉంచే పనులు మిగతా.. 11లో



# బొత్సకు వైవి ఝలక్

- నామినేషన్‌కు వైవి సుబ్బారెడ్డి డుమ్మా
- మాజీ మంత్రి అవంతి, మాజీ ఎంపిసత్యనారాయణ గైర్హాజరు
- బొత్స అభ్యర్థిత్వం వైవికి ఇష్టం లేదా?
- వైవికి చెప్పకుండానే జగన్ బొత్స పేరు ప్రకటించారా?
- బొత్స నామినేషన్‌లో అసమ్మతి
- సుబ్బారెడ్డిపై బీసీల ఆగ్రహం

(అన్వేష్)

విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి, సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు ఆదిలోనే హంసపాదు ఎదుర యింది. వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి, ఎంపి వైవి సుబ్బారెడ్డి నామినేషన్ రోజు బొత్సకు ఝలక్ ఇచ్చారు. నామినేషన్ రోజున జిల్లా కలెక్టర్ ఆఫీసు వరకూ వచ్చి, హటాత్తుగా వెనక్కివెళ్లిపోయిన సుబ్బారెడ్డి వైఖరి వైసీపీలోని బీసీ వర్గాలను ఆగ్రహపరిచింది.

విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం ఉత్తరాంధ్ర వైసీపీ అంతర్గత కుమ్ములాటను బట్టబయలుచేసింది. వైసీపీ అధినేత జగన్ ఆదేశాలతో, పార్టీ అభ్యర్థిగా సోమ వారం నామినేషన్ వేసిన మాజీ మంత్రి బొత్స సత్య నారాయణకు.. సొంత పార్టీలోనే ఎదురుదెబ్బ తగిలింది. మిగతా.. 2లో



## తెలంగాణలో హెచ్‌ఎంఐఈ

# కారు మెగా టెస్ట్ సెంటర్

- హైదరాబాద్‌లోని హ్యుందాయ్ ఇంజినీరింగ్ సెంటర్ ఆధునీకరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన హెచ్‌ఎంఐఈ

**సియోల్:** దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్ కంపెనీ దాని భారతీయ విభాగమైన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (HMIE) ద్వారా తెలంగాణలో కారు మెగా టెస్ట్ సెంటర్‌ను స్థాపించాలని యోచిస్తోంది. మెగా టెస్ట్ సెంటర్‌లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సౌకర్యం (EVలతో సహా) ఉంటుంది.

అలాగే హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, ఆధునీ కరణ, విస్తరణ ద్వారా HMIE భారతదేశం సహా ఆసియా మిగతా.. 2లో



## ధాన్యం అమ్మిన 48 గంటల్లో

# రైతు ఖాతాకు సొమ్ము

- రైతు సహాయక కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలు
- రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్ల సరఫరా
- ప్రతి కౌలు రైతుకూ గుర్తింపు కార్డు
- కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి.. ప్రతి అడుగులో రైతుకి పెద్దపీట వేస్తాం
- అన్నదాతకు ఎలాంటి కష్టం లేకుండా అండగా నిలబడతాం
- గత ప్రభుత్వం రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది
- గత పాలకులు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు బకాయిపెట్టేశారు
- పౌరసరఫరాల శాఖనూ అప్పుల్లో ముంచేసింది
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించింది
- చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి పునర్వైభవం తెస్తాం
- ఏలూరు రైతుల ధాన్యం బకాయిల చెల్లింపు కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులకు రూ. 674 కోట్ల ధాన్యం బకాయిల విడుదల

2 లో



03

దేవాదాయ సమస్యలపై అధికంగా అర్జీలు: మంత్రి ఆనం



04

విదేశీ విద్య సాయం అందించండి




10

ఎయిడ్స్ వ్యాధి కట్టడి "మీకు తెలుసా?"



08

ఆరున్నర లక్షల మంది పిల్లలకు ప్రభుత్వమే తల్లితండ్రులు



## టెలి మెడిసిన్ ద్వారా

# మెరుగైన వైద్య సేవలు

- దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్‌గా సర్కారు దవాఖానాలను తీర్చిదిద్దండి
- వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి
- గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టుపట్టించడంతో ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది
- కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీ సేకరించాలి
- ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి... రోగులకు శుభ్రమైన బెడ్ షీట్లు అందించాలి
- డోలీ మోతలు కనిపించకూడదు... ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగులను తరలించాలి
- క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:**

వైద్య ఆరోగ్య శాఖలో 2014-19 మధ్య అమలు చేసిన ఉత్తమ విధానాలను మళ్లీ ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించిందని, తద్వారా ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని సీఎం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మళ్లీ నమ్మకం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. సమీక్షలో చంద్రబాబు మాట్లాడుతూ.... "ప్రభుత్వం తరపున యాప్ రూపొందించి హెల్త్ కార్డు ద్వారా ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి సంబంధించిన వివరాలు పొందుపరచాలి. ఆసుపత్రి రోగికి అందించే వైద్య సేవలు, ఎక్విప్ మెంట్, ఇచ్చే మెడిసిన్ వివరాలు కూడా ఉండాలి. ఇలా చేయడం వల్ల ఆసుపత్రి పనితీరు ఎలా ఉందో తెలుస్తుంది. మిగతా.. 2లో

**టాప్ 5 రాష్ట్రాలతో పోటీ పడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం** 5 లో

## 'అమరావతి'కి మంత్రి మండిపల్లి రూ.3 లక్షల విరాళం


**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూ. 3,01,116/-ల విరాళాన్ని అందజేశారు. ఆ చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సోమవారం సచివాలయంలో అందజేశారు.



## త్వరలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ: డీజీపీ

**అమరావతి, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ లో త్వరలోనే పోలీస్ శాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపడతామని డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. రాయలసీమ జిల్లాల ఎస్పీలతో డీజీపీ సమీక్ష నిర్వహించారు. 'రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. గంజాయి సాగు నుంచి గిరిజనులను దూరం చేసేందుకు కృషి చేస్తాం. గంజాయి లేని రాష్ట్రంగా మారుస్తాం'అని ఆయన పేర్కొన్నారు.



## గాంధీ జయంతి రోజునే క్షమాభిక్ష ఖైదీల విడుదల

**రాజమహేంద్రవరం, మహానాడు:**

గాంధీ జయంతి రోజునే క్షమాభిక్ష ఖైదీల విడుదల ఉంటుందని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఖైదీల క్షమాభిక్షపై మంత్రి మాట్లాడారు. ఆగస్టు 15న క్షమాభిక్షపై ఖైదీల విడుదల ఉండదు. ఖైదీల క్షమాభిక్షపై కొన్ని ఫైల్స్ పరిశీలించాల్సి ఉంది. తప్పు చేయకున్నా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారు. ఇవాళ పరిస్థితులు తారుమారయ్యా యన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు


2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 13, ఆగస్టు 2024

# స్కూల్ వ్యాన్‌ల ఫిట్‌నెస్ పరీక్షలకు సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి,మహానాడు:** అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె హైవే క్రాస్ సమీపంలో స్కూల్ వ్యాను బోల్తాపడిన ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ప్రమాదంలో భవిష్య అనే చిన్నారి మృతి చెందడంపై సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై రవాణా శాఖ అధికారులు డ్రైవ్ నిర్వహిం చాలని, ఫిట్‌నెస్ లేకుండా స్కూల్ బస్సులు నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాకు సొమ్ము

**ఏలూరు,మహానాడు:** 'కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో రైతు పక్షపాతిగా నిలబడుతుంది. రైతన్నకు పెద్దపీట వేస్తుంది. రైతుకి ఎలాంటి నష్టం జరగకుండా అండగా నిలబడుతుంది. అన్నదాతకు ఆర్థిక కష్టాలు లేకుండా, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిలబడుతుంద'ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు.

ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు వేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతాంగాన్ని సంక్షోభంలో నెట్టిందనీ, రైతాంగం పడిన కష్టాలు ప్రత్యక్షంగా చూశామని, అలాంటి కష్టాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు ధాన్యం అమ్మిన 48 గంటల్లోపు సొమ్ము ఖాతాల్లో పడే ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకి అండగా నిలిచేందుకు పౌరసరఫరాల శాఖ, కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తాయని హామీ ఇచ్చారు.

సోమవారం ఏలూరు జిల్లా కేంద్రంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రైతులకు గత ప్రభుత్వంలో చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను విడుదల చేశారు. గత ప్రభుత్వం రైతులకు రూ. 1674 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలు ఉంచింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే రూ. వెయ్యి కోట్లు విడుదల చేయగా, మిగిలిన రూ. 674 కోట్లను ఏలూరులో మనోహర్ సోమవారం ఉదయం విడుదల చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రైతులకు రూ. 472 కోట్ల ఒకేసారి రైతుల ఖాతాల్లో వేసే ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా ధాన్యం బకాయిలు ఆలస్యం అయినందుకు ప్రభుత్వం తరపున రైతులను క్షమాపణలు కోరుతున్నాను. గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఎన్నో కష్టాలు పడినా తట్టుకుని మీరంతా ముందుకు వెళ్తున్నారు. గత ప్రభుత్వం రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసింది. ధాన్యాన్ని అమ్ముకున్నా చేతికి డబ్బు చేరలేదు. నిబంధనలకు లోబడి రైతులు ధాన్యం అమ్ముకున్నా ప్రతి అడుగులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల వల్ల ఎంత నష్టం వాటిల్లిందో చూశాం.

అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు గోదావరి జిల్లాల్లో పర్యటించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని అడిగితే, నాటి ప్రభుత్వంలో ఉన్న వారు రైతుల్ని ఎన్నో రకాలుగా ఇబ్బందిపెట్టారు. మిల్లర్ వద్దకు ధాన్యాన్ని తరలిస్తే రెండు రోజుల తర్వాత రమ్మనడం, స్లిప్పు తీసుకువెళ్తే తేమ శాతం తేడా ఉందని చెప్పడం. రైతుల నుంచి డబ్బు వసూలు చేయడం వంటి పనులు చేశారు.

### గత ప్రభుత్వం చేసిన తప్పులకు బ్యాంకర్లు ఫోన్లు ఎత్తడం మానేశారు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఆవేదన గురించి సమీక్ష జరిపితే అధికారులు చెప్పిన లెక్కలు చూసి భయం వేసింది. పౌరసరఫరాల కార్పొరేషన్ ని రూ. 40,550 కోట్ల రుణాల్లో ముంచేశారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.1674 కోట్ల ఉన్నాయని చెబితే వారిని ఎలా ఆదుకుంటామో అర్థం కాలేదు. నెల రోజుల్లోపే నిధులు సమకూర్చుకుని వారికి ఇవ్వాలని కూర్చున్నాం. అధికారులను ఢిల్లీకి పంపి నాబార్డు, ఎన్సీడీసీ అధికారులతో మాట్లాడి రుణాలు తెచ్చే ప్రయత్నాలు చేశాం.

గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకాలకు బ్యాంకర్లు ఫోన్లు ఎత్తడం మానేశారు. పరిస్థితిని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తే రైతులకు వెంటనే బకాయిలు చెల్లించే ఏర్పాటు చేయమన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి తెలియపర్చి సమన్వయపరచుకుంటూ గత నెలలో రూ.వెయ్యి కోట్లు చెల్లించే అద్భుత కార్యక్రమం చేశాం. మిగులు రూ. 674 కోట్లు ఇప్పుడు ఒకేసారి చెల్లించి రైతులకు భరోసా కల్పించే కార్యక్రమం చేపట్టాం.

### రైతులకూ ఈజ్ ఆఫ్ డూయింగ్ వర్తింపు

గత ఐదేళ్లుగా రైతులు పడిన కష్టాలు మామూలు విషయం కాదు. ధాన్యం కొనుగోళ్ల నుంచి గిట్టుబాటు ధర వరకు అప్పట్లో మీ తరఫున పోరాటాలు చేశాం. టీడీపీ నేతలు కూడా రైతుల పక్షాన పర్యటనలు చేశారు. జనసేన పార్టీ తరఫున కౌలు రైతు భరోసా యాత్ర పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో ఏర్పాటు చేశాం. ఈ జిల్లాలో 42 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడాన్ని నమ్మలేకపోయాం. కూటమి ప్రభుత్వంలో కౌలు రైతులకు గౌరవం దక్కే ఏర్పాటు చేస్తాం.

పండించిన పంటకు సకాలంలో చెల్లింపులు చేయాలన్న ఆలోచనను ఈ రోజు అమలు చేస్తున్నాం. రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయ కేంద్రాలుగా మార్చాము. ఈ పంట ద్వారా సీసీఐసీ కార్డులు ఇచ్చే ఏర్పాటు చేసి కౌలు రైతులందర్నీ ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మమ్మల్ని



నిలబెట్టిన రైతుల రుణం తీర్చుకుంటాం. గత ప్రభుత్వంలో దళారులు రైతు భరోసా కేంద్రాలను వారి స్వార్థానికి వాడుకున్నారు.

రాష్ట్ర ప్రజల్లో ఇప్పటికీ 62 శాతం ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వ్యాపారవేత్తలతోపాటు రైతులకు కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సౌకర్యం కల్పిస్తాం. రైతు సహాయక కేంద్రాలకు వెళ్తే సంతృప్తి కలిగే విధంగా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తాం.

వచ్చే ఖరీఫ్ లో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసే ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం పక్షాన మాటిస్తున్నాం. గత ప్రభుత్వం గోతాలు, ధాన్యం రవాణా విషయంలో రైతులకు అండగా నిలిచింది లేదు. వ్యవసాయ పరికరాలను విస్మరించారు. కూటమి ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ నుంచి రైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు సరఫరా చేయాలని నిర్ణయించాము. రైతులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు.

### ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడుతుంది. మా మీద నమ్మకంతో ఓటు వేసి బాధ్యత అప్పగించిన ప్రజల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 150 కందిపప్పు సరఫరా చేస్తున్నాం. బియ్యం విషయంలోనూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. గత ప్రభుత్వం కంప్యూటర్ చీటీ పేరిట దొంగ ప్లాన్ వేసి కొంత మంది మిల్లర్లకే రైతులు అమ్మే విధంగా పథకం వేసింది.

కూటమి ప్రభుత్వంలో రైతులు దగ్గరలో ఉన్న మిల్లర్లకే ధాన్యం అమ్మే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతులను కాపాడుకుంటాం. ఎక్కడా నష్టపరచం. పౌరసరఫరాల శాఖ రుణాలు రూ.40 వేల కోట్లలో వచ్చే మార్చి 31 నాటికి రూ. 10 వేల కోట్లు తిరగి బ్యాంకర్లకు చెల్లించేందుకు ఏర్పాటు చేస్తున్నాం. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కష్టపడుతున్నారు.

ఉభయ గోదావరి జిల్లాల్లో అద్భుతమైన వేర్ హౌస్ లు ఏర్పాటు చేస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో ఈ ప్రభుత్వం వెనకాడదు. ప్రతి గింజా కోనుగోలు చేసే విధంగ పని చేస్తాం.

వ్యవసాయ శాఖ, మార్కెంటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంగా పని చేసి ఈ క్రాప్ ద్వారా నష్టపోయిన ప్రతి గింజకి పరిహారం అందే ఏర్పాటు చేస్తామ'ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, రోషన్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, పౌరసరఫరాల శాఖ ఎండీ వీర పాండియన్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి శెల్వి పాల్గొన్నారు.

# బొత్సకు వైవి ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

ఉత్తరాంధ్ర పార్టీ ఇన్చార్జి వైవి సుబ్బారెడ్డి, ఆయన మద్దతుదారులయిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మాజీ ఎంపి సత్యనారాయణ నామినేషన్ కార్యక్రమానికి ముఖం చాటేయడం పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. పార్టీకి చెందిన స్థానిక సంస్థల సభ్యులను ఏకం చేయాల్సిన సమయంలో.. స్వయంగా పార్టీ ఇన్చార్జి సహాయ నిరాకరణ చేశారన్న సంకేతాలు, అధికార పార్టీకి వరంగా మారతాయన్న ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

దానికితోడు బీసీకి టికెట్ ఇవ్వడం సుబ్బారెడ్డికి ఇష్టం లేదని, అందుకే ఆయన నామినేషన్ రోజున విశాఖలో ఉన్నప్పటికీ కార్యక్రమానికి హాజరుకాలేదన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. నిజానికి ఆయన అగ్ర కులానికి చెందిన మరో నేతకు టికెట్ ఇప్పించాలని భావించగా, ఈ విషయంలో జగన్ నేరుగా రంగంలోకి దిగి బలమైన నేత బొత్సను ఎన్నిక బరిలోకి దింపినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థి ఎంపిక అంశంపై తనను సంప్రదించకపోవటం, ఎవరినీ లెక్కచేయని బొత్సను అభ్యర్థిగా ఎంపిక చేయడాన్ని సుబ్బారెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని వైసీపీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఒకవేళ బొత్స విజయం సాధిస్తే, ఇక ఉత్తరాంధ్రలో తన ప్రాధాన్యం ఉండదన్న మరో ఆందోళన కూడా సుబ్బారెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణమంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి సత్యనారాయణ, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వర్గీయులైన వైసీపీ స్థానిక సంస్థల సభ్యులు బొత్స విజయానికి సహకరించడంపై అను మానాలు వ్యక్తమవుతున్నాయి.

నిజానికి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ ఎన్నికల తర్వాత పార్టీలో అంటీముట్టనట్లు వ్యవహరిస్తుండగా, మాజీ ఎంపి సత్యనారాయణ భూముల కేసుల్లో పీకల్లోతు మునిగిపోయారు. ఇదిలాఉండగా ఎమ్మెల్సీ ఎన్నికలో 838 ఓట్లు ఉండగా, వైసీపీకి 530 ఓట్లు ఉన్నాయి. వైసీపీ నుంచి టీడీపీ-జనసేనలోకి చేరికలు జరిగినప్పటికీ.. ఇంకా 250 ఓట్లు కూటమి అభ్యర్థికి అవసరం ఉంది.

# తెలంగాణలో హెచ్‌ఎంఐఈ కారు మెగా టెస్ట్ సెంటర్

(మొదటిపేజీ తరువాయి..)

పసిఫిక్ ప్రాంతంలో మరింత ఉపాధిని కల్పించనుంది. తెలంగాణకు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సియోల్‌లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో సోమవారం సమావేశ మయ్యారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చల అనంతరం HMIE ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశం తమకు చాలా ముఖ్యమైన మార్కెట్ అని,భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ సెట్టింగ్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. అత్యాధునిక పరీక్షా సౌకర్యాల అభివృద్ధి చేసేందుకు తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు హెచ్‌ఎంఐఈ ప్రతినిధులు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దిగ్గజ కంపెనీల నుంచి పెట్టుబడులను తెలంగాణలో పెట్టించేందకు తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ HMIE ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక రచిస్తోందన్నారు.

రాష్ట్రం అనుసరిస్తున్న పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో ప్రగతిశీల, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో వ్యాపారం చేసేందుకు HMIE వంటి అత్యుత్తమ-తరగతి కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు.

హెచ్‌ఎంఐఈ మెగా టెస్ట్ సెంటర్ సమీపంలోని సౌకర్యాలు ఇతర అనుబంధ సంస్థలు, సరఫరాదారులను ఆకర్షించే అవకాశం ఉంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుంది.

# టెలి మెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రంలో కిడ్నీ బాధితులు ఎంత మంది ఉన్నారో మండలాల వారీగా వివరాలు సేకరించాలి. కిడ్నీ సమస్య కారణాలపై అధ్యయనం చేయాలి. కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న నీటి సదుపాయంపైనా లోతైన అధ్యయనం చేయాలి. గతంలో ఉద్దానంలో పూర్తిస్థాయిలో రీసెర్చ్ చేయడం వల్లే పూర్తిస్థాయిలో సమస్యను గుర్తించగలిగాం. ఉద్దానంలాగే ఇప్పుడు మరికొన్ని ప్రాంతాల్లో కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయి.

పేదలకు అందుబాటులో ఉండేలా సిటీ స్కాన్ సర్వీసెస్ ను ముందుగా అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయాలి. ప్రి ల్యాబ్ టెస్ట్ ల అనంతరం పేషెంట్లకు సరైన విధానంలో మెడిసిన్ ఇవ్వగలిగితే 50 శాతం కంట్రోల్ చేయెచ్చు. రోగులకు డైట్ ప్లాన్, న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించగలిగితే వ్యాధుల నుండి కాపాడవచ్చు. రాష్ట్రంలో టీబీ రోగులు ఎంతమంది ఉన్నారో సమగ్ర అధ్యయనం చేసి వారికి కంటిన్యూగా మెడిసిన్ అందించాలి.

ఆసుపత్రులలో ప్రసవం తర్వాత శిశువుల మిస్సింగ్ కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...మిస్సింగ్ కేసులు వస్తే అధికారులపై చర్యలు తప్పవు. ఎన్టీఆర్ బేబీ కిట్స్ ను మళ్లీ తల్లులకు అందించాలి. బేబీలకు అవసరమైన సామాగ్రిని కిట్స్ ద్వారా అందించాలి. ప్రతి స్కూలులో పిల్లలకు కంటి పరీక్షలు చేసిన తర్వాత ఏం యాక్షన్ తీసుకున్నారో రిపోర్టు చేయాలి. టెలీ మెడిసిన్ కు గతంలో వరల్డ్ బ్యాంకు నుండి రూ.2,300 కోట్లు నిధులు తీసుకొచ్చాం.

కార్పొరేట్ లెవల్లో సేవలు అందించాలని నిర్ణయించాం. గ్రామాల్లో ఉండేవారికి టెలీ మెడిసిన్ ద్వారా మంచి డాక్టర్లతో అందించాలని నిర్ణయించాం. కానీ దాన్ని గత ప్రభుత్వం సరిగా అమలు చేయలేదు. టెలీ మెడిసిన్ పై ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలి.

అంగవైకల్యంతో బాధపడేవారికి వివిధ రూపాల్లో పెన్షన్ అందిస్తున్నాం. సదరం ఫేక్ సర్టిఫికేట్ల జారీపై చర్యలు తీసుకోవాలి. ఈ అంశంపై పూర్తిస్థాయిలో సమాచారం కోసం పంచాయతీ రాజ్ శాఖతో కలిసి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలి' అని సీఎం అన్నారు.

### డోలీ మోతలు కనిపించకూడదు

'ఫీడర్ అంబులెన్స్‌కు సాధారణ అంబులెన్స్‌కు కనెక్టివిటీ పెంచాలి. డోలీతో ఇంకా మోసుకొస్తున్న సందర్భాలు కనబడుతున్నాయి. డోలీ మోతలు మళ్లీ రిపీట్ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. ఫీడర్ అంబులెన్స్‌లు వెళ్లగలిగినప్పటికీ సాధ్యంకాదని నిర్లక్ష్యం వహిస్తే నేరుగా నేనే ఆ ప్రాంతాన్ని సందర్శిస్తా. 104 అంబులెన్సుల పట్ల ప్రజల్లో సంతృప్తి ఉందా లేదా అన్నది ముఖ్యం.

ఏదో వెళ్లి కొన్ని టెస్టులు చేసి వచ్చి మొత్తం పరిష్కరించామని చెప్పడం సరికాదు... ప్రజల సంతృప్తిపై ఆరా తీయాలి. ఆసుపత్రుల్లో చనిపోయిన వారి దేహాలను ఇంటికి చేర్చాలన్న ఉద్దేశంతో గతంలో మహాప్రస్థానం అంబులెన్స్ లను తీసుకొచ్చాం...వాటిని కూడా మరుగున పెట్టారు. అవసరాన్ని బట్టి అంబులెన్స్ ల వినియోగాన్ని పెంచాలి. ఆసుపత్రుల్లో రోగులకు అందించే బెడ్ షీట్లు కూడా నాణ్యత, శుభ్రంతో ఉండాలి.

ప్రజల్లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వ్యాధిపై అవగాహన తీసుకురాగలిగితే మరణాలను తగ్గించవచ్చు. రాష్ట్రంలో జోన్ల వారీగా సర్వీస్ ప్రొవైడర్ మానిటర్ ఏర్పాటు చేసి ఆసుపత్రుల్లో చేసే శానిటేషన్ ను అబ్జర్వేషన్ చేయాలి. మెడ్ టెక్ జోన్ పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. యేడాదికి రూ.10 వేల కోట్ల టర్నోవర్ మెడ్ టెక్ జోన్ ద్వారా జరుగుతోంది. తక్కువ ఖర్చుతో అన్ని రకాల మెడికల్ ఎక్విప్ మెంట్ ను అందిస్తోంది.

అయినా దీన్ని గత ప్రభుత్వం వినియోగించుకోలేదు. నియోజకవర్గం స్థాయిలో పీపీపీ విధానంలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం.వారికి ప్రభుత్వమే స్థలం అందిస్తుంది. ప్రభుత్వ, పీపీపీ ఆసుపత్రలను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తాం. దేశంలోనే ఏపీ ఆసుపత్రుల పనితీరు బెస్ట్ గా ఉండాలి." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# పల్నాడు రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువులు కేటాయించండి

- వ్యవసాయాదారితమైన పల్నాడులో సాగుకు ఇబ్బంది లేకుండా ఎరువులు అందించాల్సి ఉంది
- 2500 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి సరఫరా చేయాలి
- రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ
- ప్రత్యేక కార్యదర్శిని కోరిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



**పల్నాడు,మహానాడు:** వ్యవసాయదారితమైన పల్నాడు ప్రాంతంలో రైతుల అవసరాలకు తగ్గట్టుగా, సాగుకు ఇబ్బంది లేకుండా ఎరువులు కేటాయించాలని.. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి నీరజా అడిడంను టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. ఈ మేరకు కేంద్ర కార్యదర్శి కి ఎంపీశ్రీకృష్ణదేవరాయలు విన్నతిని పంపించారు. నాగార్జునసాగర్ నుండి సాగునీటిని విడుదల చేయడం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు అధికంగా వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, మరో 15 రోజుల తర్వాత వరి, మిర్చి వంటి పంట సాగుకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. ఈ పంటల సాగుకు డిఏపి ఎరువులు 2500 మెట్రిక్ టన్నులు మేర అవసరం ఉందని, కావున పల్నాడు జిల్లాకు ఎరువుల శాఖ నుండి ఒక రేక్ డిఏపి కేటాయించబడేలా చొరవ చూపాలని కోరారు. ఐఎఫ్‌ఎఫ్సిఒ / ఐపిఎల్ వారు అనుమతి పొందినట్లయితే సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అయిన పల్నాడులో రైతాంగానికి ఎరువులు కొరత లేకుండా అందించాలని విజ్ఞప్తి చేశారు.


# 2.74 లక్షల మందికి రైతు బీమా

### అన్నదాతలకు కాంగ్రెస్ సర్కార్ శుభవార్త

**హైదరాబాద్, మహానాడు:** నిరుపేద రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ సర్కార్ రైతు బీమాపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి గాను ఆగస్టు 15 నుంచి రైతు బీమా పథకాన్ని పునరుద్ధరించనుంది.

18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారు ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో మొత్తం 75.86 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా.. గతేడాది జూన్ వరకు మరో 3.22 లక్షల మందికి కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చినట్లుగా వ్యవసాయ శాఖ గుర్తించింది. అందులో 2.32 లక్షల మంది మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో అన్ని అర్హతలు ఉండి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారితో కలిపి 2.71 లక్షల మంది అర్హులని తేల్చారు.

అదేవిధంగా జూలై 30 నాటికి 60 ఏళ్లు దాటిని



వారిని పథకం నుంచి తొలగించి మిగతా అర్హులైన 45.13 లక్షల మంది ఇన్సూరెన్స్‌లను రెన్యూవల్ చేయాలని అధికారులు నిర్ణయించారు. వాటికి తోడు కొత్తగా అర్హులైన 2.74 లక్షల మందికి కలిపి మొత్తం 47.87 లక్షల మంది రైతులను ప్రభుత్వం రైతు బీమాలో భాగస్వాములను చేయనుంది.

ఏడాదికి ఒక్కో రైతుకు రూ.3,600 చొప్పున సర్కారే ప్రీమియం చెల్లిస్తుంది. రైతు సహజంగా లేదా ప్రమాదవశాత్తు మరణించినా, ఆ కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందనుంది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 13, ఆగస్టు 2024

# దేవాదాయ సమస్యలపై అధికంగా అర్జీలు: మంత్రి ఆనం

- **జగన్‌వి చిల్లర రాజకీయాలు: పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల విమర్శ**

**మంగళగిరి, మహానాడు:**



గ్రీవెన్స్ కార్యక్రమంలో దాదాపు 250 కిపైగా వితులు వచ్చాయని.. వాటిలో నేడు అధికంగా దేవాదాయ శాఖకు చెందిన అర్జీలు వచ్చాయని ఆశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అతెలిపారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ నేతలు బుచ్చి రాంప్రసాద్, రమ ణలతో అర్జీదారులు ఇచ్చిన వినతుల పరిష్కారానికి కృషి చేసినట్టు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) మంగళగిరి జాతీయ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు.

వచ్చిన అర్జీల్లో కొన్నింటిని వెంటనే పరిష్కరించాం.. మరికొన్ని ఆ శాఖకు పంపి పరిష్కరిచేలా చర్యలు తీసకున్నాం. టీడీపీ పార్టీ ప్రధాన కార్యాలయానికి నిజమైన సమస్యతో వస్తే తమకు న్యాయం జరుగుతుందని అర్జీ దారులు సంతోషంగా వెళుతున్నారు. వచ్చిన అర్జీలపై ఫోన్లు చేసి టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే అక్కడికి అక్కడే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. నిజమైన సమస్యలు కలిగిన వారికి ఒక పరిష్కర వేదిక టీడీపీ ప్రధాన కార్యా లయం. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, నేతలు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిరోజు కృషి చేస్తున్నారు. బాధి తులకు న్యాయం చేయడమే మా లక్ష్యం. వారికి నమ్మకం భరోసా కల్పించేలా గ్రీవెన్స్ నడుస్తోంది.

చట్ట ప్రకారం న్యాయం పొందుతున్నామని అర్జీదారులు భావిస్తే... ప్రభుత్వ కార్యాలయాల్లో కంటే పార్టీ కార్యాల యానికే ఎక్కువ అర్జీలు వస్తాయి. ప్రజల సమస్యల పరిష్కారానికి మా అధినేత ఆలోచన చాల గొప్ప విషయం. ఇది నిరంతరం కొనసాగుతోంది. దేవాలయాల భూ కబ్జాలపై సంబంధిత నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించాం. దేవాలయాల ఆస్తులను కాపాడటానికి కట్టుబడి ఉన్నాం. దాదాపు ఆరు లక్షల 40 వేల ఎకరాలు దేవాదాయ ఆస్తులుగా ఉన్నాయి. లక్షా 50 వేల ఎకరాల భూమి సర్వీస్ ఇనామ్‌ల కింద ఉన్నాయి. ఈ భూములను కూడా అన్యాక్రాంతం



చేశారు. నేడు కొంతమంది నాయీ బ్రాహ్మణులు వచ్చి 22ఏ1సీ కింద భూములు ఉన్నాయని... వాటిని దేవాలయ భూమిగా చూపిస్తున్నారని చెప్పారు. కాని సర్వీస్ ఇనాం ఇచ్చిన భూమికి వారు సేవా కార్యక్రమాలు చేస్తేనే ఆ భూము లను అనుభవించడానికి ఉంటుంది కాని అమ్ముకోవడానికి లేదని వారికి వాస్తవం చెప్పి పంపించాం.

టీటీడీలో జరిగిన అక్రమ కార్యక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతోంది. ఈవోగా అర్హత లేని వ్యక్తికి అడిషనల్ ఈవో గా పదవిని సృష్టించి కట్టబెట్టారు. టీటీడీలో పదవిని చేపట్టి అన్ని అర్థాలకు కారమణమైన ధర్మారెడ్డి అనేక తప్పుడు కార్యక్రమాలకు పాల్పడ్డారు. తిరుమల నుండే ప్రక్షాళన ప్రారంభం అవుతుందని చంద్రబాబు చెప్పారు. అందులో భాగంగానే విజిలెన్స్ ఎంక్వైరీ వేశాం.. కొన్ని నివేదికలు మా దృష్టికి వచ్చాయి.. త్వరలోనే చర్యలు తీసుకుంటాం. పూర్తి నివేదిక రాగానే టీటీడీపీ ప్రక్షాళన చేస్తాం.. ఇంకోసారి ఇలాంటి అక్రమాలు జరగకుండా చూస్తాం.

ఒక అసిస్టెంట్ కమిషన్ ఉద్యోగికి అంత ఆస్తులు ఎలా వచ్చాయి. నాటి ప్రభుత్వంలో కొంతమందితో పరిచయాలు పెట్టుకున్ని అన్ని తానే అయ్యి తన శాఖకు సంబంధం లేకపోయినా కూడా అన్ని పనులు చేసింది. అక్రమార్జనకు పాల్పడిందని ఆమెపై ఎంక్వైరీ చేస్తే ఎవ్వరూ చెప్పకూడని విషయాలు కూడా మా తెలిశాయి. ప్రభుత్వ పరంగా మా పరిధి ఉన్నంత వరకే అక్రమ ఆస్తులపై అసిస్టెంట్ కమిషన్ గా ఉన్న ఆమెను సస్పెండ్ చేశారు. విజిలెన్స్ నుండి పూర్తి నివేదిక రాగానే ప్రభుత్వపరంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రేమ సమాజం భూములను సమాజ సేవకు, పరుల సేవకు పనిచేయాలని ఆనాటి పెద్దలు ప్రేమ సమా జాన్ని అందుకే స్థాపించారు. కాని నేడు ఆ ప్రేమ సమాజం పేరే మార్చేసేలా అక్కడ కొందరు స్వార్థపరులు పనిచేశారు.

శాసన సభ అంటేనే పెద్దల సభ నేడు పెద్దల సభలో



ఉన్న వాళ్లే దారుణంగా అక్రమ సంబంధాలతో ఉన్నారు. అక్రమ సంబంధాలతో రొడ్డెక్కిన వారు ఎలా సభకు వచ్చి మండలిలో మాట్లాడుతారు. సభమీద గౌరవం ఉన్నా తన కుటుంబంపై సానుకూల వాతావరణం ఉన్నా.. దువ్వాడ శ్రీనివాస్ శాసనమండలి సభ్యత్వాన్ని వదిలిపెట్టి తన కుటుం బాన్ని గౌరవంగా చూసుకోవాలి. దోపిడీకి నెలవైన వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి శ్రీనివాస్ చేత రాజీనామా చేయించాలి. ఇప్పటికే వైసీపీని రాష్ట్ర ప్రజలు సమాధి కట్టారు. ఇక పుష్పగుచ్ఛం పెట్టడమే ఆలస్యం.

**జగన్ రెడ్డివి చిల్లర రాజకీయాలు: వర్ల రామయ్య విమర్శ**

జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలు గుణపాఠం నేర్పినా మారడంలేదు. దళిత బిడ్డలు మాకొద్దు ఈ జగన్ అని తగిన శాస్తి చేశారు. ప్రపంచ మేథావి బీఆర్ అంబేద్కర్ పేరును పక్కన పెట్టి జగన్ విదేశీ విద్యాదీవెన అని పేరు పెట్టుకున్నారు. ప్రతిపక్షంగా మేము వ్యతిరేకించినా వినలేదు. దళితులు దాన్ని మనసులో పెట్టుకున్నారు. సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పారు. బీఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు అన్ని గౌరవిస్తాయి. 11 కేసుల్లో ఛార్జ్ షీట్ లు ఎదుర్కొంటూ.. 5 కేసుల్లో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్ షీట్‌లు ఎదుర్కొంటూ ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరుడిగా పేరుపొందిన ఈ జగన్ రెడ్డి ..దళితులకు దేవుడిలాంటి అంబేద్కర్ పేరును తీసేయడంపై ఆగ్రహించి ఎన్నికల్లో తగిన శాస్తి చేశారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కుండా చేశారు.

మళ్లీ అదే చిల్లర రాజకీయం చేస్తున్నారు. తెలంగాణలో 100కోట్ల చిల్లరకే ఏపీలో కంటే గొప్పగా అంబేద్కర్ విగ్ర హాన్ని ఏర్పాటు చేస్తే.. ఇక్కడేమో 400 కోట్లకు పైగా ఖర్చు పెట్టి దోచుకున్నారు. మళ్లీ అంబేద్కర్ పేరును చిన్నగా పెట్టి.. జగన్ రెడ్డి పేరును పెద్దగా పెట్టారు. అంత అవమానం జరిగినా వైసీపీ ప్రభుత్వంలో దళితులు నోరు మెదపలేదు. నాడు కడుపు మండిన దళితులు నేడు జగన్ పేరును తొలగిస్తే దాన్ని వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి చిన్న దెబ్బతగల్లేదు. జగన్ రెడ్డి పేరును మాత్రమే తొలగించారు. ప్రతి పక్ష హోదా కూడా దక్కకపోవడంతో దుష్ట రాజకీయానికి జగన్ రెడ్డి తెరలేపాడు. జగన్ రెడ్డి ఎంత ఫేక్ రాజకీయం చేయాలనుకున్నా నేడు దళితులు నమ్మడంలేదు. జగన్ రెడ్డి దుష్ట రాజకీయానికి పావులుగా మారడానికి ఏ దళితులు సిద్ధంగా లేరు.

# ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్‌పై ప్రత్యేక దృష్టి!

- **సమీప భవిష్యత్తులో మరింత పురోగతి సాధించేలా ప్రణాళికలు సిద్ధం**
- **ఈ దిశగా.. ఎన్ఎంఈటీతో బాటలు**
- **ఆరో ఎన్ఎంఈటీ గవర్నింగ్ బాడీ మీటింగ్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**
- **ఏపీ ఎన్ఎంఈటీ తరహాలో.. మెరిట్ ఏర్పాటు చేసుకోవడాన్ని అభినందించిన మంత్రి**

**న్యూఢిల్లీ,మహానాడు:**

భారతదేశంలో ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్ కు సంబంధించి భవిష్యత్తులో మరింత సానుకూల ముందడుగు వేయబోతు న్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో.. జరిగిన ఆరో ఎన్ఎంఈటీ (నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్) గవర్నింగ్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి ఎక్స్-అఫిషియో చైర్మన్ హోదాలో కేంద్రమంత్రి ప్రసం గించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఖనిజ సంపదలకు లోటులేదన్నారు. కానీ ఇంతవరకు వివిధ కారణాలతో..అనుకున్నంతగా ఆ సామర్థ్యాన్ని అందిపుచ్చు కోలేదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2015లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎన్ఎంఈటీ ను స్థాపించారన్నారు. ఈ సంస్థ ద్వారా.. ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్లో ఏటేటా పురోగతి సాధిస్తున్నామన్నారు. రాష్ట్రాలు ఎన్ఎంఈటీ నిధులను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.

రానున్న రోజుల్లో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లేం దుకు.. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, ప్రైవేటు రంగానికి అవసరమైన సహకారాన్ని అందించడం వంటి ప్రణాళికలను సిద్ధం చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు. సాంకేతికతకు పెద్ద పీట వేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంపూర్ణ సహకారం అందించేం దుకు కృషిచేస్తామన్నారు. సహకార సమాఖ్య విధానంలో అన్ని రాష్ట్రాలను కలుపుకుని ముందుకెళ్తామని ఈ సంద ర్భంగా కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.


ఎన్ఎంఈటీ ద్వారా చేపట్టిన వివిధ కార్యకలాపాలను, ప్రాజెక్టులను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. నేషనల్ జియోసైన్స్ డేటా రిపాజిటరీ (ఎన్‌జీడీఆర్) పోర్టల్ ద్వారా.. ఎక్స్‌ప్లొరేషన్ ద్వారా సాధించిన పురోగతిని అందు




బాటులో ఉంచుతున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలో ఈ రంగంలో మరింత పురోగతి సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు.

అంతకుముందు.. కేంద్ర అటామిక్ ఎనర్జీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీశ్ దుబే మాట్లాడుతూ.. దేశంలో ఖనిజాల సామర్థ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్రాలతో కలిసి పనిచేసేందుకు సిద్దంగా ఉన్నామని, పరస్పర సహకారంతో జాతి నిర్మాణానికి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

ఏపీ గనుల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గనుల రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. ఎన్ఎంఈటీ తరహాలో.. ఆంధ్రప్రదేశ్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ట్రస్ట్ (మెరిట్)ను ఏర్పాటు చేశామన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్, క్రిటికల్ మినరల్స్ ఎక్స్‌ప్లొరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించా మని ఆయన వెల్లడించారు. కాగా, ఏపీ తరహాలోనే మిగిలిన రాష్ట్రాలు ఇలాంటి ఆలోచనలతో ఎక్స్‌ప్లొరేషన్‌కు ప్రోత్సా హాన్ని అందించాలని కిషన్ రెడ్డి సూచించారు.


ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని నివాసంలో రాజమహేంద్రవరం ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, ఏపీ బీజేపీ జనరల్ సెక్రటరీ మధుకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ, అభివృద్ధి అంశాలపై చర్చించారు.

# నెలరోజుల్లో కృష్ణమ్మ హారతి పునఃప్రారంభం

- **దేవాదాయశాఖ మంత్రి ఆనం**

**అమరావతి, మహానాడు:**



గోదావరి-కృష్ణా సంగమ ప్రాంతమైన పవిత్ర సంఘమం (ఇబ్రహీంపట్నం) ఫెర్రీ వద్ద నెలరోజుల్లోగా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పునఃప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో కృష్ణమ్మ హారతి కార్యక్రమం పునఃప్రారంభానికి సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం(జిఓఎం)సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గతంలో సీఎం చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతిని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిత్యం నిర్వహించి నట్టు తెలిపారు. అయితే గత ఐదేళ్ళ కాలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మరలా కృష్ణమ్మ హారతిని నెల రోజుల్లోగా పునఃప్రారంభించాలని ముఖ్య మంత్రి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కృష్ణమ్మ హారతి నిర్వహహణకు పవిత్ర సంఘమం-ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు, విద్యుత్, బస్సు రవాణా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, జలవనరులు, సిఆర్డిఏ, దేవాదాయశాఖ, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, పోలీస్, ట్రాన్సుకో, మున్సిపల్ తదితర శాఖల అధికారులు వారి స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు. రానున్న రోజుల్లో పవిత్ర సంఘం వద్ద కేవలం కృష్ణమ్మ హారతికే పరిమితం కాకుండా ఆప్రాంతాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవా లన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ఆ దిశగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలి సమావేశం జరిగిందని అధికారుల స్థాయిలోను, జిల్లా యంత్రాంగం స్థాయిలోను సంబంధింత శాఖల అధికారులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి త్వరిత గతిన కృష్ణమ్మ హారతిని పునఃప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజమహేంద్రవరంలో గోదావరి హారతి ప్రస్తుతం కొనసాగు తోందని దానిని మరింత పటిష్ఠవంతంగా నిర్వహించేందుకు కూడా త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె.పార్థసారథి మాట్లాడుతూ కృష్ణమ్మ హారతి అనేది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని దానిని నెలరోజుల్లోగా పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడ టిటిడి లేదా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఒక దేవాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆప్రాంతాన్ని రాష్ట్రానికే ఒక ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సూచించారు. అక్కడకు వచ్చే పర్యాటకులు, భక్తులు తదితరులకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ 2016 నుండి పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతి జరగలేదని, తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందన్నారు. కలెక్టర్ సృజన మాట్లా డుతూ ఇప్పటికే పవిత్ర సంఘమం, ఇబ్రహీం పట్నం ఫెర్రీవద్ద జంగిల్ క్లియరెన్సు పనులను చేపట్టినట్టు తెలిపారు. విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఓ రామారావు మట్లాడుతూ కృష్ణమ్మ హారతి నిర్వహణకు 6 పంట్లు,10 సెట్ల హారతులు అవసరం ఉందని చెప్పారు. సమావేశంలో డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ మురళి, విజయవాడ పశ్చిమ డిసిపి టి.హరికృష్ణ,ఇంకా సంబం ధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ గుడిసె దగ్ధం!

- **వైసీపీ నేత ప్రోద్బలం**

**నూజెండ్ల, మహానాడు:**

నూజెండ్ల మండలం ఉప్పలపాడు ఎస్టీ యానాది కాలనీకి చెందిన గిరిజన మహిళ మేకల కోటమ్మ గుడిసె దగ్ధమైంది. బాధితురాలు అందించిన వివరాలివి. కోటమ్మ తెలుగుదేశం పార్టీ(టీడీపీ)కి ఓటు వేసిందని కక్ష కట్టిన వైసీపీ నాయకుడు నక్క నాగిరెడ్డి ఆమెను హతమార్చేందుకు పథకం వేశారు. ఆ కాలనీలోని వైసీపీ వర్గీయులైన ఇల్లా హనుమంతరావు, రామ కోటయ్య, వీరాంజి, రాజయ్యలతో గుడిసెలో నిద్రిస్తున్న కోటమ్మను చంపేందుకు గుడిసె తగుల పెట్టించాడు. గుడిసెకు మంటలు అంటుకున్నట్టు గమనించిన కోటమ్మ, కుటుంబ సభ్యులు తప్పించుకొని ప్రమాదం నుండి బయటపడ్డారు.

ఎమ్మెల్యే ఎన్నికల్లో తాము టీడీపీకి ఓటు వేశామని కక్ష కట్టి నాగిరెడ్డి తనను చంపేందుకు గుడిసె తగలబెట్టించడమే కాక



సోమవారం ఉదయం తన వద్దకు నాగిరెడ్డి వచ్చి షార్ట్ సర్క్యూట్తో నీ గుడిసె తగలబడిందని బుకాయిస్తూ బెదిరించాడని బాధితురాలు కోటమ్మ బోరుమంది. తనను హత్య చేసేందుకు ప్రయత్నించి, గుడిసెను తగలబెట్టించిన వైసీసీ నాయకుడు నక్క నాగిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరుతోంది.

# రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి

- **ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

**గన్నవరం, మహానాడు:**

రాజకీయ నాయకులు నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు సూచించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా సోమవారం సాయంత్రం ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో వెంకయ్య నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యార్లగడ్డను సాదరంగా ఆహ్వానించిన వెంకయ్య నాయుడు దాదాపు గంటన్నర సేపు వారిద్దరూ వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు.

ఈ సందర్భంగా రాజకీయాల్లో ఎలా ఉండాలో, ఎలా ఉండ కూడదో తెలియచేస్తూ వెంకయ్యనాయుడు ఎమ్మెల్యే యార్లగడ్డకు పలు సూచనలు ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలతో పాటు మానవతా విలువలకు కట్టుబడి ఉండాలని, కులమతాలకతీతంగా ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రతి ఒక్కరికి పనులు చేసి పెట్టి మంచి పేరు సంపాదించుకోవాలన్నారు.

గత కొంతకాలంగా రాజకీయాల్లో బూతులు మాట్లాడటం ఫ్యాషన్‌గా మారిందని దీన్ని ప్రజలు కూడా చిత్కరించుకున్న విషయం మొన్నటి ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. అందరితో మమేకమవుతూ ముందుకు సాగితే భవిష్యత్తు ఉంటుందని



వివరించారు. కమిట్మెంట్‌తో పనిచేస్తే ఉన్నత శిఖరాలు చేరు కోవచ్చని వెంకయ్య నాయుడు తెలిపారు.

మాతృభాష అభివృద్ధికి కృషి చేయాలని యార్లగడ్డ కు సూచిం చారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించ టంతో పాటు, తగు సూచనలు సలహాలు ఇవ్వాలని వెంకయ్య నాయు డును యార్లగడ్డ కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 13, ఆగస్టు 2024



















# విదేశీ విద్య సాయం అందించండి


**24వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలు**

**పలు సమస్యలపై తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు**

**అమరావతి, మహానాడు:** కష్టాల్లో ఉన్నామంటే చాలు.. క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు 'ప్రజా దర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు 'ప్రజాదర్బార్'కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎమ్ఎస్ఎమ్ఈ ఆటో పార్క్ ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు.
- మంచానికే పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు.
- భర్త లేని తాను ముగ్గురు పిల్లలతో 26 ఏళ్లుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెర్వు మరియమ్మ కోరారు.
- విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు.
- హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికెట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు.
- ఎంసీయే చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ జిల్లాలో జరిగిన భూఅక్రమాలపై విచారణ చేసి సామాన్యులమైన తమకు న్యాయం చేయాలని విశాఖ జిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందిన కే.అప్పారావు, కే.శ్రీను, కే.అప్పలరాజు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన భూములను గత ప్రభుత్వ అండతో వైసీపీ నేతలు కబ్జా చేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు.
- విదేశీ విద్య పథకం కింద కెనడాలో చదువుతున్న తమ కుమారుడికి ఆర్థికసాయం మంజూరు చేయాలని ఏలూరు జిల్లా బాపిరాజుగూడెంకు చెందిన బి.శ్రీనివాసరావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.
- అన్ని అర్హతలు ఉన్న తనకు గత ప్రభుత్వం హోంగార్డు ఉద్యోగం కల్పిస్తామని ఆశ చూపి వంచించిందని, తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా సూరంపాలెంకు చెందిన నల్లల మణికంఠ విజ్ఞప్తి చేశారు.
- కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెంకు చెందిన నల్లల త్రిమూర్తులు అనే రైతు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ ఏడాది ఏప్రిల్ లో సేంద్రియ పద్ధతిలో సాగుచేసి, 150 బస్తాలకు పైగా ఉండే తన ధాన్యపు కుప్ప దగ్ధమై ఆపారనష్టం సంభవించిందని కన్నీటి పర్యంతమయ్యారు. నష్టపరిహారం కోసం గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు.
- తిరుపతి జిల్లా గూడురు మండలం రెడ్డిగుంటలో తాను కొనుగోలు చేసిన 1.61 ఎకరాలకు పాస్ బుక్, పట్టా ఇప్పించాలని మెండా రామచంద్రయ్య విజ్ఞప్తి చేశారు.
- కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన తమను 2021 సెప్టెంబర్‌లో ఉద్యోగాల నుంచి తొలగించారని, తగిన న్యాయం చేయాలని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసిన సిబ్బంది మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.
- లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తన భర్తకు మెరుగైన వైద్యం అందేలా సాయం చేయాలని విజయవాడ పోరంకి గ్రామానికి చెందిన షేక్ ఆయేషా మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వ అండతో ఇంటి స్థలాన్ని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్న వైసీపీ నేత నాదెండ్ల చంద్రమౌళిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా మార్కాపు రానికి చెందిన పెరుమాళ్ల మోహన్ రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. నాదెండ్ల చంద్రమౌళి, అతడి తండ్రి నాదెండ్ల సుబ్రహ్మణ్యం రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఎకరాల అసైన్డ్, దేవాలయ భూములు కూడా కాజేశారని ఫిర్యాదు చేశారు. ఇరువురి భూఅక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
- గత ఐదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఒంగోలుకు చెందిన బి.వెంకా యమ్మ విజ్ఞప్తి చేశారు. విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ అర్జీదారులకు భరోసా ఇచ్చారు.





5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 13, ఆగస్టు 2024

# పేదలపై టీడీపీ కూటమి ప్రభుత్వం కక్ష

- అస్సైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపేయడం దుర్మార్గం
- సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో వైయస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు ధ్వజం

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలో పేదలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు ఆక్షేపించారు. ప్రభుత్వం అసైన్ చేసి 20 ఏళ్లు పూర్తయిన అసైన్డ్ భూములపై అసైనీలకు పూర్తి హక్కులు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఇప్పుడు ఆ అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపాలంటూ ఆదేశాలివ్వడం అత్యంత దుర్మార్గమని ఆయన స్పష్టం చేశారు.

దీర్ఘకాలంగా భూములు సాగు చేసుకుంటున్నా, ఆ రైతులకు వాటిపై ఎలాంటి హక్కు లేక, నానా ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో 20 ఏళ్లు నిండిన అసైన్డ్ భూములపై, వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని నాడు సీఎం వైయస్.జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని జూపూడి వెల్లడించారు. ఒరిజినల్ అసైనీ ఎవరో వారి పేరుపై మాత్రమే రిజిస్టర్ చేసి వారికి మాత్రమే అమ్ముకునే అవకాశం ఇచ్చారని ఆయన తెలిపారు.

ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్షలాది రైతుల పరిస్థితి గందరగోళంగా మారిందని, వారు మరిన్ని ఇబ్బందుల్లో పడే పరిస్థితి వచ్చిందని జూపూడి చెప్పారు. ఆ అసైన్డ్ భూములపై ఇప్పటికే అధికార పార్టీ నాయకులు కన్నేశారని, పలు చోట్ల వారు పేదలను బెదిరిస్తున్నారని, ఆ విధంగా భూములు స్వాధీనం




చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

చుక్కల భూములకు సంబంధించి చంద్రబాబు హయాంలో 22ఏ జాబితాలో పెడితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగించిందని జూపూడి గుర్తు చేశారు. 97 వేలకు పైగా కుటుంబాలకు చెందిన 2,06,171 ఎకరాలకు సంబంధించిన చుక్కల భూములను, వారికి పూర్తి హక్కులు కల్పించడం జరిగిందని ఆయన ప్రస్తావించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయలేక, ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్న చంద్రబాబు, ఈ విధంగాపలు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆక్షేపించిన జూపూడి ప్రభాకర్‌రావు, పేదల పక్షాన తమ పార్టీ పోరాడుతుందని వివరించారు.

# హర్ ఘర్ తిరంగా.. మనందరి బాధ్యత!

- ప్రతి ఒక్కరూ ఈ పండగలో ఉత్సాహంగా పాల్గొనాలి
- జాతీయ సమైక్యతను కాపాడటం మనందరి బాధ్యతన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లోని తన నివాసంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన కిషన్ రెడ్డి దంపతులు

హైదరాబాద్,మహానాడు:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కోరారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా.. హైదరాబాద్ లోని తమ నివాసంలో కిషన్ రెడ్డి దంపతులు జాతీయ జెండాను ఎగుం వేశారు. మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

75 ఏళ్ల స్వతంత్ర్య పండుగ సందర్భంగా 23 కోట్ల మంది భారతీయులు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారని, రేపటి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఈ స్ఫూర్తిని కొనసాగించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు తిరంగా



ర్యాలీలు నిర్వహించి.. ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలన్నారు. దేశ సమైక్యతను కాపాడుకునే ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. ఆగస్టు 9న దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆగస్టు 15 వరకు కొనసాగనుంది.



# సీఎం చంద్రబాబుతో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల భేటీ

- రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చ

అమరావతి,మహానాడు:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు. సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్‌తో కలిసి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడుతో సోమవారం బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు.

నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల



బృందం గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తోంది. ఈ బృందంలో వరల్డ్ బ్యాంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సీనియర్ స్పెషలిస్ట్ రఘు కేశవన్, లీడ్ ట్రాన్స్పోర్ట్ స్పెషలిస్ట్ గెరాల్డ్ పాల్ అలీవియర్, సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ కింగ్ యున్ షెన్, సౌత్ ఏషియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలిరజాక్ ఎఫ్.ఖలీల్ ఉన్నారు.

మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం విజయవాడ వచ్చిన ప్రపంచ బ్యాంక్ బృందం....మధ్యాహ్నం వరకూ విజయవాడ సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. సీఆర్డీయే గురించి అమరావతి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులు బృందానికి వివరించారు. శనివారం మధ్యాహ్నం అమరావతిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు.

రెండో రోజు ఆదివారం రాజధానిలోని రోడ్లను, కొండవీటి వాగు ఎత్తిపోతల పంప్ హౌస్ ను పనులను పరిశీలించడం తో పాటు విట్, ఎస్ఆర్ఎం, ఎయిమ్స్‌లను పరిశీలించారు. సోమవారం సెక్రటేరియట్‌లో సీఎం చంద్రబాబుతో వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణంలో ఎలా ముందుకెళ్తుందనేదానిపై వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ప్రపంచంలోని ఉత్తమ ప్రమాణాలు, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు.

# మాధురికి మానసిక చికిత్స చేయించాలి

- ఆమెలో శృంగార పరమైన ఉన్మత్త లక్షణాలు
- తీవ్రమైన ఉద్వేగ లోపాన్ని సైకోసిస్ లక్షణంగా భావించాలి
- భార్యా పిల్లలు ఉన్న శ్రీనివాస్ తో సంబంధం పెట్టుకోవడాన్ని కాండక్టు డిజార్డర్ గా గుర్తించాలి
- శ్రీనివాస్ భార్య వాణి, కూతుళ్ళకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ అవసరం
- సైకాలజిస్ట్ సుధాకర్ రెడ్డి సూచన

తిరుపతి, ఆగస్టు 12,మహానాడు:

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో వివాహేతర బంధం వివాదంగా మారడంతో, ఆత్మ హత్యాప్రయత్నం చేసిన దివ్వల మాధురికి మానసిక చికిత్స చేయించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి సలహా ఇచ్చారు. కేవలం కేసులు పెట్టి శిక్షలు వేసి, శారీరకంగా తగిలిన గాయాలకు చికిత్స చేస్తే సరిపోద న్నారు. ప్రవర్తనను బట్టి ఆమె మానసిక రుగ్మతలతో బాద పడుతున్నట్టు భావించాలని చెప్పారు. తక్షణం విశాఖపట్నం మానసిక ఆరోగ్య కేంద్రానికి తరలించి పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించాలన్నారు. ఆమెలో తీవ్రమైన డిప్రెషన్, సైకోసిస్ లక్షణాలు ఉన్నాయని చెప్పారు. ఆమె మొదటి భర్తను వదిలేసి భార్యా పిల్లలు ఉన్న శ్రీనివాస్‌తో సంబంధం పెట్టు కోవడాన్ని కాండక్టు డిజార్డర్‌గా గుర్తించాలన్నారు.

అలాగే ఆమెలో శృంగార పరమైన ఉన్మత్త లక్షణాలు ఉన్నాయన్నారు. గతంలో కూడా ఒకసారి ఆత్మ హత్యా ప్రయత్నం చేసిందని తెలిపారు. ఈ సారి తానే స్వయంగా కారులో వెళ్లి ఆగివున్న లారీని ఢీ కొట్టి ఘోరమైన రీతిలో ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నం చేశారని చెప్పారు. ఇలాంటి తీవ్రమైన ఉద్వేగ లోపాన్ని సైకోసిస్ లక్షణంగా భావించాలన్నారు. శ్రీనివాస్ భార్య వాణి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఆరోపణలను తట్టుకోలేక ఆత్మ హత్యకు ప్రయత్నించాను అనడం నిందగా భావించాలన్నారు.



మాధురిపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిసిందని చెప్పారు. ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం పలాస వద్ద జాతీయ రహదారిపై యాక్సిడెంట్ చేసినందుకు గానూ ఆమెపై కేసు నమోదు చేశారని అన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో పాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించేలా వ్యవహరించినందుకు చట్ట ప్రకారం ఆమెపై కేసులు పెట్టారని చెప్పారు.

నూతన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 125 కింద ఈ కేసు నమోదైందని తెలిపారు. అయితే ఇలాంటి వారికి మానసిక చికిత్స అవసరం అన్నారు. ఒక సారి సైకియాట్రిస్ట్ ద్వారా పరీక్షలు చేయిస్తే ఆమె మానసిక స్థితి తెలుసుందన్నారు. అవసరం అయితే చికిత్స చేయించాలని సూచించారు. కాగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ ఆయన భార్యవాణి, కూతుళ్ళకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ అవసరం అన్నారు. సామాజిక శ్రేయస్సు దృష్టితో తన అభిప్రాయం చెప్పానని ఆమె పట్ల తనకుఎలాంటి వ్యతిరేకత లేదని సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# కవితకు మళ్లీ చుక్కెదురు

- మధ్యంతర బెయిల్‌కు 'సుప్రీం' నో

న్యూఢిల్లీ,మహానాడు:

సుప్రీంకోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.

మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది.

కాగా ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న



సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు.

సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచ్చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.

ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని, అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరఫు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు.

# టాప్ 5 రాష్ట్రాలతో పోటీ పడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం

- పాలసీ రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలి
- 15 శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేట్ సాధన లక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలి
- పరిశ్రమల స్థాపనలో ఎపికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకురావాలి
- 100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు తీసుకురావాలి
- ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం
- పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

అమరావతి,మహానాడు:

పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీ పడే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలని, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

15 శాతానికి పైగా వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో అమల్లోకి తేనున్న నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై రూపొందించిన ముసాయిదా విధానాన్ని పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, అధికారులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి గతంలో ఎపికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. 2014-19 కాలంలో ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలో మొదటి స్థానంలో ఉండేవారిమని మళ్ళీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై ఒక నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

ప్రస్తుతం 53శాతం రామెటీరియల్ కింద రాష్ట్రం నుండి వెళుతున్నాయని వాటికి ఏవిధంగా వాల్యూ ఎడిషన్ ఇవ్వాలో చూడాలని అన్నారు. పిపిపి, పి-4 విధానాలను నూతన విధానంలో పొందుపర్చాలని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు అవసమరైన అనుమతులు వేగవంతంగా ఇవ్వగలిగితే పరిశ్రమలు త్వరగా ఏర్పాటు అవుతాయని సీయం అన్నారు.

దేశంలో ఏ రాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో



ఉన్నాయని కావున పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీయం చంద్రబాబు పేర్కొన్నారు.

అంతేగాక దేశ పశ్చిమ తీరం కంటే తూర్పుతీర ప్రాంతం రోడ్డు, రైలు, విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానించబడి ఉందని, నదుల అనుసంధానం కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయగోరే వారికి అన్ని విధాలా అనుకూలమైన అంశాలని పేర్కొన్నారు. వేగవంతంగా, కాస్ట్ ఎఫెక్టివ్ నెస్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

భారతదేశానికి కొత్తగా ఏ పరిశ్రమ వచ్చినా దానిని ఏపికి తీసుకువచ్చే విధంగా మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గతంలో కర్నాటకకు వెళ్ళి పోయిన హీరో మోటార్స్, తెలంగాణాకు వెళ్ళిపోయిన అపోలో టైర్స్ వంటి సంస్థలను ఎపికి తీసుకువచ్చామని సియం చంద్రబాబు గుర్తు చేశారు.

గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో పెద్దఎత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం రూపకల్పన జరగాలని చెప్పారు. ఈనెల 16న పారిశ్రామక వేత్తలతో సమావేశం కానున్నామని, అదే విధంగా ఈనెల 23న మళ్లీ నూతన పారిశ్రామికాభివృద్ధి విధానంపై మరొకసారి సమావేశమై చర్చిద్దామని సీయం చంద్రబాబు అధికారులకు చెప్పారు. అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి డా.యువరాజ్ ప్రతిపాదిత 2024-29 ఎపి పారిశ్రామికాభివృద్ధి పారిశ్రామిక విధానం ముసాయిదాలో పొందుపర్చిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింయకు వివరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖమంత్రి టిజి.భరత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, సియం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్.శ్రీధర్, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 13, ఆగస్టు 2024

## వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

- కులదూషణపై గవర్నర్, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం
- విశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం

**విశాఖపట్నం, మహానాడు:** పరాయి మహిళతో అక్రమ సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా కట్టుకున్న భార్యను, కన్నబిడ్డలను హింసిస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, అతని తల్లి, కుటుంబసభ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టి అరెస్ట్ చేయాలని విశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. మీడియా ముఖంగా శ్రీనివాస్ తల్లి చేసిన కులదూషణను తీవ్రంగా ఖండించారు.

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. భార్యాపిల్లలు ఉండగా వేరే మహిళతో ఉంటున్న దువ్వాడ శ్రీనివాస్ ను అతని తల్లి, కుటుంబసభ్యులు మందలించకుండా, తమకు న్యాయం చేయాలని అడిగిన దువ్వాడశ్రీనివాస్ భార్య వాణి, అతని కుమార్తె డాక్టర్ హైందవిని పరుష పదజాలంతో దూషించడమే కాకుండా, శెట్టిబలిజ యాత గౌడ సంఘీయులను జాతి తక్కువ, కులం తక్కువ అందంగా ఉండరు అంటూ మీడియాలో దువ్వాడ శ్రీనివాస్ తల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

బీటెక్ చదివి చెన్నైలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ, రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడి మంచి పొజిషన్లో ఉన్న దువ్వాడ శ్రీనివాస్ అల్లుడు డాక్టర్ హైందవి భర్త మోహన్ కుమార్‌ను కులం పేరుతో దూషించిన దువ్వాడ శ్రీనివాస్ తల్లి వ్యాఖ్యలను విశాఖ




యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గీత కులాలను కించపరిచిన దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని, వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

లేకుంటే గీత కులాల తరఫున ఉద్యమాన్ని ఉద్ధృతం చేయడంతోపాటు ముఖ్యమంత్రి, గవర్నర్లకు ఫిర్యాదు చేస్తామన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పాలి. మహిళలపై వేధింపులు, కులదూషణపై జాతీయ మహిళా సంఘం, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాలు స్పందించాలని కోరారు. సమావేశంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు, సంచార సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ గౌడ్ యాత, ఉత్తరాంధ్ర యాత శెట్టిబలిజ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఒడిసెల సూరిబాబు, గెద్దాడ రమేష్, పోలవరపు శ్రీనివాసు, దొడ్డి రాజు, వడిసల సంపత్, సంపంగి ఈశ్వరరావు, కొల్లి ఈశ్వర రావు, నెల్లి రాజు, పిల్లి రమణ, పంపాన కన్నబాబు తదితర గీత సంఘీయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులు!

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ

**హైదరాబాద్, మహానాడు:** ఇతరుల ఘనతను తమ ఘనతగా చెప్పుకునేవాళ్లను పరాన్న జీవులు అంటారు. కాంగ్రెస్ నాయకుల, ప్రభుత్వం తీరు అలాగే ఉందన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ భవనంలో విలేకర్లతో మాట్లాడారు. ఆ వివరాలివి. సీతారామ ప్రాజెక్టు ప్రారంభ సన్నాహక సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ మంత్రులు నెత్తి మీద నీళ్ళు చల్లుకుంటున్నారు. మంత్రులు ఈ ప్రాజెక్టు కోసం క్రెడిట్ తీసుకునేందుకు మంత్రులు పోటీ పడుతున్నారు. ఈ నెల 15న సీఎం రేవంత్ క్రెడిట్ తీసుకునేందుకు ఇంకో ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టును తనకూ ఇష్టమైన పనిగా మొదలుపెట్టారు. ప్రాజెక్టుకు ఎలాంటి అడ్డం కులు ఉండకూడదని కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. ప్రభుత్వం మారడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి రిబ్బన్ కటింగ్ చేసే అవకాశం వచ్చింది.




సీతారామ ప్రాజెక్టును అడ్డుకోడానికి కాంగ్రెస్ కోర్టులో కేసులు వేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కష్టాలు అధిగమించి పట్టుదలతో పూర్తి చేసింది. ఈ రోజు మీకు రిబ్బన్ కటింగ్ చేసే అవకాశం వచ్చింది కాబట్టి ప్రాజెక్ట్ కట్టినట్టి కటింగ్ ఇస్తున్నారు. ఇతరుల ఘతనను తమ ఘనతగా చెప్పుకునేవాళ్లను పరాన్న జీవులు అంటారు. కాంగ్రెస్ నాయకుల, ప్రభుత్వం తీరు అలాగే ఉంది. 75 కోట్లకే లక్షన్నర ఎకరాలకు నీళ్లు ఇచ్చామంటే నోబెల్ ప్రైజుకు ఇవ్వాలి. మీరు ప్రారంభించిన మూడు పంపు హౌసు పనుల్లో పది పైసల పనన్నా మీరు చేశారా? ప్రాజక్టు కట్టాలంటే డిజైన్, భూముల సేకరణ, అనుమతులకు ఏళ్లు పడుతుంది. మీరు ఏడు నెలల్లోనే పూర్తి చేశారా? ప్రాజెక్టు దగ్గరికి రోజూ ఒక మంత్రి వెళ్తున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీ పడుతున్నారు. జనం మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు. 30 వేల ఉద్యోగాల తీరులాగే ఉన్నది సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరు. మా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 95 శాతం పూర్తిచేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్, పరీక్షలు అన్నీ పూర్తి చేసి నియామకాల దగ్గరే ఆగిపోయింది. కాంగ్రెస్ నియామకాలు చేసి తన ఘనతగా చెప్పుకుంటోంది. మేం నిర్మించిన ఫ్లైఓవర్లను, ప్రాజెక్టులను ప్రారంభిస్తూ, మేం తెచ్చిన బస్సులకు జెండాలుపుతూ, మేం అమలు చేసిన పథకాలకు చెక్కులు పంచుతూ కాలం గడపుతున్నారు. కేసీఆర్ ఆనవాలు చెరిపేస్తామని అంటున్నారు. మీ తండ్లాట, మీ తాపత్రయమే నీ నైతిక పతకానికి సంకేతం. సీతారామ ప్రాజెక్టు క్రెడిట్ కేసీఆర్‌దే అని చెప్పిన మంత్రి తుమ్మల ఇప్పుడు అదే మాట గుండెలపైనే చెయ్యేసుకుని చెప్పాలి. సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ కల. కృష్ణా నీళ్లు రాకపోవడంతో గోదావరి నీళ్లను ఒడిసిపట్టి ఖమ్మం జిల్లాను మొత్తం రెండు పంటలతో సస్యశ్యామలం చేయాలనుకున్నారు. రాజీవ్, ఇందిరా సాగర్‌లలో మీరు మూడు వేల సామర్థ్యం పెట్టగా కేసీఆర్ తొమ్మిది వేల క్యూసెక్కులకు పెంచారు. వందేళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకున్నారు. ఇప్పుడు మీరు ఈ ప్రాజెక్టును మేం కట్టామంటున్నారు.

ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్లో ఎనిమిది ప్యాకేజీల్లో అయిదు మేం పూర్తిచేశాం. మిగతా మూడింటిలో 80 శాతం పని పూర్తయింది. మోటార్లు, పంప్ హౌసుల నిర్మాణం బీఆర్ఎస్ హయాంలో జరిగిందే. మీరు నెత్తిమీద నీళ్లు చల్లుకుని పాపపరిహారం చేసుకుంటున్నారు. ప్రాజెక్టు పేరే సీతారామ ప్రాజెక్టు.. రాముడు సత్యవాక్పరిపాలకుడు. సత్యానికి, ధర్మానికి ప్రతిరూపం. ఆయన పేరుపై కట్టిన ప్రాజెక్టు అబద్దాలు చెప్తే ఆ భగవంతుడు కూడా క్షమించడు. ఇతరుల ఘనతను మీదిగా చెప్పుకునే భావదారిద్ర్యం నుంచి మీరు బయటపడాలి. పేరు కోసం ఇంత దిగజారాలా? మీరు 2005 నుంచి 2014వరకు మీరు తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టుకు కనీసం అనుమతులు కూడా తీసుకు రాలేదు. భట్టివిక్రమార్క అప్పుడు కూడా కేబినెట్ హోదాలో ఉన్నారు. ప్రాజెక్టును మేం రైతుల అవసరాల కోసం రీడిజైన్ చేసుకుని ఆయకట్టును 3 లక్షల ఎకరాల నుంచి 6 లక్షల 74వేల ఎకరాలకు పెంచాం. ఇప్పటికైనా పబ్లిసిటీ స్టంట్స్ మాని సంక్షేమంపై దృష్టి పెట్టండి.

## సీఎంపై 'సాక్షి'లో రాతలు హేయం!

- కుప్పం పోలీసులకు టీడీపీ నేతల ఫిర్యాదు

**కుప్పం, మహానాడు:** సీఎం చంద్రబాబు నాయుడుపై సాక్షి పేపర్‌లో ఇష్టాను సారంగా రాతలు రాస్తున్నారని ఆ రాతలను ఖండిస్తున్నామని స్థానిక టీడీపీ నేతలు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోకర్‌లా సీఎం చంద్రబాబును పోలుస్తూ సాక్షి పేపర్‌లో వార్తలు రాస్తున్నారన్నారు. అసత్య వార్తలు రాస్తున్న సాక్షి పేపర్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసు స్టేషన్ ఎదుట సాక్షి పేపర్‌ను తగలబెట్టి నిరసన తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవా లనే ఇలాంటి కుట్రలకు జగన్మోహన్ రెడ్డి పాల్పడుతున్నారన్నారు. మరోసారి సీఎం చంద్రబాబుపై తప్పుడు రాతలు రాస్తే, కుప్పంలో సాక్షి పేపర్ రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## సమాజ సేవకు పౌర సత్కారం...

- సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధుకు ప్రముఖుల అభినందన

**గుంటూరు, మహానాడు:** సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి చేస్తున్న సమాజ సేవను గుర్తించిన పౌర సంస్థలు సోమవారం స్థానిక జీఎస్టీ కమిషనర్ హాల్లో ఘనంగా సత్కరించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పి. రామచంద్రరాజు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మానవత ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు, నేస్తం వ్యవస్థాపకుడు జలీల్ అహ్మద్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తో కూడిన పౌర సంస్థల బృందం సాధు నరసింహారెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఈ నెల తొమ్మిదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా 51 ప్రదేశాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించి 4100 యూనిట్ల రక్తాన్ని సేకరించటం అభినందనీయమన్నారు. సాధు నరసింహారెడ్డి చొరవతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ జీఎస్టీ బృందం 4100 రక్తదాతల నుండి స్వచ్ఛందంగా రక్తం సేక రించి తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం కొరత రాకుండా కృషి చేయడం హర్షణీయమన్నారు.

నరసింహారెడ్డిని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న




ఉన్నతాధికారులు విద్య,వైద్య రంగాలలో కృషి చేస్తే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పి. రామచంద్రరాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో రక్తం కొరతను తీర్చే మహా యజ్ఞంలో సాధు నరసింహారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ప్రసంగిస్తూ సమాజ సేవలో భాగస్వామ్యం కావటం ఆనందంగా ఉందన్నారు. పేద విద్యార్థులకు సహాయం చేయటం ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రోత్సహించటం ఆనందం కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, దేశముఖ్ జీఎస్టీ అధికారులు సిహెచ్ ఈశ్వర్, జి.శ్రీనివాసరెడ్డి, తదితరులు ప్రసంగించారు.

## చిరుమామిళ్ళలో పర్యటించిన కేంద్ర అధికారుల బృందం

- వివిధ అభివృద్ధి పనుల పరిశీలన

**చిరుమామిళ్ళ, మహానాడు:** కేంద్రం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారి సొలొమోన్ ఆరోకీయా రాజ్ మండలంలోని ఆదర్శ గ్రామం చిరుమామిళ్ళలో పర్యటించారు. జలశక్తి అభియాన్ కింద జలజీవన్ మిషన్ పతకం ద్వారా గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను సొలొమోన్ ఆరోకీయా రాజ్ సారథ్యంలోని కేంద్ర స్థాయి అధికారుల బృందం పరిశీలించింది. ఇందులో భాగంగా లింగారావుపాలెం రోడ్డులో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు (మంచి నీటి చెరువు) వద్దకు చేరుకుని జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులను ఆరా తీశారు.



చెరువు రక్షణ కొరకు ఇనుప కంచె ఏర్పాటు చేసినట్లు అధికారులు వారికి తెలిపారు. చెరువు విస్తీర్ణం, పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం, గ్రామంలో ఉన్న మొత్తం జనాభా వివరాలను సొలొమోన్ ఆరోకీయా రాజ్ అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటుగా గ్రామంలో మైక్రో ఫిల్టర్, ఫిల్టర్ ఫ్లాట్ఫారం, హెడ్ వర్క్స్ దగ్గర పుంపు సెట్లు వంటివి ఈ పథకం కింద చేపట్టి వాటిని పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.

అనంతరం ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్న ప్రాంగణంలో అధికారుల బృందం మొక్కలు నాటారు. ఆ తరువాత స్థానిక గ్రామ సచివాలయంలో గ్రామ మంచి నీటి పారిశుద్ధ్య కమిటీ సభ్యులు, గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కమిటీ సభ్యుల చేత నీటి నాణ్యత పరీక్షలు కూడా చేయించారు. గ్రామస్థులతోమాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొలొమోన్ ఆరోకీయా రాజ్‌తో పాటుగా కేంద్ర భూగర్భ, జల వనరుల శాఖఉన్నతాధికారి మాధవ్, జలజీవన్ మిషన్ జిల్లా అధికారి ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కిరణ్ కుమార్, సురేష్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఏడుకొండలు, ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, ఏపీవో పుష్పరాజు, ఎపిఎం సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి అల్లడి స్వాతి, టీఏ ముత్యాల రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, జిల్లా కో ఆర్డినేటర్ రంగారావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.

## రూ.36 లక్షల విలువచేసే బాటిళ్లు ధ్వంసం

- జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుపతి, మహానాడు:** ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేయడం, అమ్మడం గాని ఏ.పీ ఎక్సైజ్ చట్టం ప్రకారం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షకు గురవుతారని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 సమయంలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన మద్యం బాటిళ్లను, అనుమతి లేకుండా బెల్టు షాపుల ద్వారా అమ్ముతుండగా పట్టుబడిన మద్యం బాటిళ్లను, నాటుసారా ను జిల్లా పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మెంట్ బ్యూరో అధికారులు స్థానిక బాలాజీ కాలనీ పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం ధ్వంసం చేశారు. దాదాపు 27,568 వివిధ రకాల పరిమాణంలో ఉన్న మద్యం బాటిళ్లను (క్వార్టర్, హాఫ్, ఫుల్) రోడ్ రోలర్ సహాయంతో తొక్కించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లా మీదుగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పలు సందర్భాల్లో పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ అమ్ముతున్న వారిపై 300 కేసులు రిజిస్టర్ చేసి, సీజ్ చేసిన మద్యం బాటిళ్లను కూడా దాదాపు 27,568 అన్ని క్వాంటిటీల (5,017.12 లీటర్లు) బాటిళ్లను రోడ్లు రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేయడం జరిగిందని వీటి విలువ దాదాపు 36 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.

అధిక సంపాదనకు ఆశపడి అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం బాటిళ్లను సరఫరా చేసి వాటిని అమ్మడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే శిక్షార్హులు కాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేయరాదని, అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో అక్రమ ధనార్జన కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చాలామంది ముఖ్యంగా యువకులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇటువంటి వాటికి దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన సూచించారు.

పదేపదే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పీ.డీ యాక్టులు కూడా నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందిస్తూ, దాడులను మరింతగా



ముమ్మరం చేసి పూర్తిస్థాయిలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తిరుపతి జిల్లా మీదుగా రాష్ట్రం లోకి ప్రవేశించ కుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

తిరుపతి జిల్లాకు అంతర్ రాష్ట్రాలు అయినా తమిళనాడు, కర్ణాటక సరిహద్దు ఉండడంతో అక్రమంగా రవాణా చేసి డబ్బులు సంపాదించుకోవాలి అనుకునే వారు తిరుపతి జిల్లా మీదుగా సరఫరా చేస్తూ రాష్ట్రంలో అక్రమ మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని కావున తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లాలోకి వచ్చే దారులు అన్నింటిలోనూ ఎంట్రీ పాయింట్ల వద్ద నిఘాను ముమ్మరం చేస్తూ, దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో ఈ స్మగ్లింగ్ను అరికట్టడానికి మరింతగా కృషి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, రాజేంద్ర సెబ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, తిరుపతి సీఐలు, ఎస్సైలు, పోలీస్, సెబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుని దగ్గరకు వెళ్ళి అర్జీ స్వీకరించిన కలెక్టర్

**ప్రకాశం, మహానాడు:** ప్రకాశం భవనంలో 'మీ కోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను కలెక్టర్ .ఏ. తమీమ్ అన్సారియా స్వీకరించారు. అర్జీ తీసుకొచ్చిన ఓ దివ్యాంగుని కోసం వేదికపై నుంచి కిందకు దిగివచ్చి అతని వివరాలను తెలుసుకున్నారు. ' మీకోసం ' అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.



7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 13, ఆగస్టు 2024

# హ్యాండ్‌బాల్ మీట్ ప్రారంభించిన కలెక్టర్




**చిలకలూరిపేట, మహానాడు:**
మద్దిరాల పీఎం జవహర్ నవోదయ విద్యాలయ వేదికగా మూడు రోజుల పాటూ జరగనున్న రీజినల్ హ్యాండ్ బాల్ మీట్–2024 పోటీలను కలెక్టర్ అరుణ్ బాబు సోమవారం ప్రారంభించారు. చిలకలూరి పేట మండలం, మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ విద్యాలయ సమితి జెండాను ఆవిష్కరించి, క్రీడా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారు.



## నాగార్జున సాగర్ ప్రాజెక్ట్
# క్రస్టు గేట్లు మూసివేత

◆ **జలాశయానికి తగ్గిన ఇన్ ఫ్లో**

**మాచర్ల, మహానాడు:**
నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్టు గేట్లు మూసివేశారు. జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. ఇన్ ఫ్లో : 94,0,077 వేల క్యూసెక్కులు. ఔట్ ఫ్లో : 94,0,077 వేల క్యూసెక్కులు. గరిష్ఠ నీటిమట్టం: 590 అడుగులు. ప్రస్తుతం: 588.60 అడుగులు. పూర్తిస్థాయి నీటి నిల్వ : 312.5050 టీఎంసీలు, ప్రస్తుతం :307.8746 టీఎంసీలు.

# ఆలయ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు

◆ **ఎంపీ పార్థసారథి**

**హిందూపురం, మహానాడు:**
హిందూపురం పట్టణం పరిగి రోడ్డువద్ద నూతనంగా నిర్మించబోయే శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవాలయ భూమిపూజ కార్యక్రమానికి హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసింహ స్వామి



ఆలయానికి పార్లమెంటు నిధుల నుంచి 15 లక్షలు రూపాయలను విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో అర్జీ ఇవ్వటానికి వచ్చిన అంగవైకల్యం కలిగిన యువకుని వద్దకు వెళ్లి అర్జీని స్వీకరించిన మంత్రి సంధ్యారాణి. సత్వరమే న్యాయం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి.

## పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌పై
# విచారణ మరోసారి వాయిదా

**అమరావతి,మహానాడు:**



ఈవీఎం నేలకేసి కొట్టిన కేసులో నిందితుడైన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. సోమవారం పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. గతంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి వద్దకే ఈ పిటిషన్ వెళ్లాలని, హైకోర్టుకు పోలీసుల తరపు న్యాయవాది అశ్వనీకుమార్ సూచించారు. రోస్టర్ ప్రకారం ప్రస్తుతం ఉన్న కోర్టులోనే విచారించాలని పిన్నెల్లి తరపు సీనియర్ న్యాయవాది వాదించారు. అనంతరం కేసు తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 14కు వాయిదా వేసింది.

# తిరుమల ఘాట్ రోడ్లలో చిరుత సంచారం

◆ **సెప్టెంబర్ 30వ తేదీ వరకు ద్విచక్ర వాహనాలపై ఆంక్షలు**

**తిరుమల,మహానాడు:**



చిరుత సంచారం నేపథ్యంలో ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాలపై ఆంక్షలు విధించారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు ద్విచక్ర వాహనాలపై ఆంక్షలు విధించారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలకు అనుమతి ఉందని తెలియజేశారు.

# సుజాత భూ సమస్య వెంటనే పరిష్కరించాలి

**మంత్రి అనగానికి లోకేష్ ఆదేశాలు**

**నరసరావుపేట, మహానాడు:**
పల్నాడు జిల్లా నరసరావుపేటలో గొట్టిముక్కల సుజాత పొలం వివాదంపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఆ వివరాలు.. సుజాత భూ వివాదంకి వెంటనే పరిష్కారం చూపాలని మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కి ఆదేశాలు... నరసరావుపేట మండలం ఇక్కుర్తిలో మూడు రోజులుగా పొలంలోనే కొడుకు, కూతురుతో కలిసి సుజాత ఆమరణ నిరాహారదీక్ష... తన పొలాన్ని అల్లూరివారిపాలెంకి చెందిన కొందరు ఆక్రమించు కున్నారని ఆరోపణ... నరసరావుపేట రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం




లేదని ఆవేదన... బాధితురాలు సుజాతకి నేరుగా ఫోన్ చేసిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్... తగిన ఆధారాలతో రేపు వచ్చి కలవాలని సుజాతకి ఫోన్ కాల్... మంత్రి సత్య ప్రసాద్ స్వయంగా ఫోన్



చేయడంతో దీక్ష విరమించిన సుజాత కుటుంబం... నిమ్మరసం ఇచ్చి సుజాతతో దీక్ష విరమింపజేసిన నరసరావుపేట ఎమ్మార్వో వేణుగోపాల్.

# తెలంగాణ పర్యాటకానికి ప్రపంచ పటంలో స్థానం కల్పిస్తాం

◆ **ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఖిల్లాను పరిశీలించిన అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం,మహానాడు:**
ఇందిరమ్మరాజ్యంలో ఏడాది కాలంలోనే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిని చూస్తారు. పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తాం. తెలంగాణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించి ప్రపంచ పటంలో స్థానం కల్పిస్తాం.

ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లాలో మంత్రులు, mla లను తీసుకొని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి నిర్ణయించడం అభినందనీయం అన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే వారు మహబూబ్నగర్ జిల్లాలో కార్యక్రమం పూర్తిచేసుకుని ఖమ్మం జిల్లాలో ప్రారంభించారని వివరించారు. నెలకు ఒకసారి మంత్రులు ఎమ్మెల్యేలు ఆయా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కుటుంబాలతో సహాబస చేయాలని మంత్రిగారు నిర్ణయించడం మంచి



విషయం అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఎకోటూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని



డిప్యూటీ సీఎం తెలిపారు. కిన్నెరసాని నుంచి భద్రాచలం వరకు అడవులు ఎకో టూరిజానికి అనువుగా ఉన్నాయని తెలిపారు. నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం మొదలు జమలాపురం మీదుగా భద్రాచలంలోని సీతారాముల ఆలయం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఖిల్లాకు రోప్‌వే కావాలన్న డిమాండ్ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉందని తెలిపారు. రోప్ వే నిర్మాణానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుమతులు ఇస్తూ వెంటనే సంతకాలు చేశారని త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని వాటిని కొద్ది నెలల్లోనే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు వెలకొండపల్లి బౌద్ధ ఆరామాల వద్దకు జపాన్ లాంటి దేశాల నుంచి బుద్ధిష్టులను ఆహ్వానించాలన్నారు. ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు వచ్చి స్థానికంగా ఆదాయం పెరిగి యువతకు ఉపాధి కలుగుతుందన్నారు.

హైదరాబాద్ సాఫ్ట్వేర్‌కు కేంద్రం. ఆ ఉద్యోగులు నెలకు ఒకసారి సెలవు దొరికితే ప్రశాంతంగా గడిపేందుకు అడవుల్లో ట్రెక్కింగ్, వాకింగ్ ట్రాక్, రిసార్ట్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వారానికి లేదా నెలకు ఒకసారి ఆటవిడుపు కోసం ఈ పర్యాటక ప్రాంతాలు ఉపయోగపడతాయన్నారు. ఆటవిడుపుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తే పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంత్రి జూపల్లి నాయకత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం దేదీప్యమానంగా వెలుగుందుతుందన్నారు.

# ఈ ఐదేళ్లలో రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మార్చుతాం..

- ◆ **అమరావతి బ్రాండింగ్‌తో ఐపీఎల్ క్రికెట్ టీంను ప్రమోట్ చేస్తాం.**
- ◆ **గల్లీ నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం.**
- ◆ **క్రీడామైదానాలు, స్టేడియంల ఏర్పాటుకు కృషి**
- ◆ **క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తాం.**
- ◆ **ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు అనే తేడా లేకుండ విద్యార్థులకు ఒక గంట క్రీడలకు కేటాయించాల్సిందే**
- ◆ **సర్టిఫికెట్ల కుంభకోణంపై దృష్టి పెట్టి నిజమైన క్రీడాకారులకు పూర్తి న్యాయం చేస్తాం.**
- ◆ **సీఎంతో మాట్లాడి అతి త్వరలోనే సరికొత్త క్రీడాపాలసీని రూపొందిస్తాము.**
- ◆ **గత ఐదేళ్లలో క్రీడలకు అన్యాయం జరిగింది.**
- ◆ **గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా అంటూ అభాసుపాలు కార్యక్రమం నిర్వహించారు.**
- ◆ **రవాణా మరియు యువజన, క్రీడాశాఖా మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**విజయవాడ,మహానాడు:**
రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా వచ్చే ఐదేళ్లలో తయారు చేస్తామని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రవాణా మరియు యువజన, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించిన అనంతరం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని SAAP సమావేశ మందిరంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని, చివరలో ఆడుదాం ఆంధ్రా అంటూ అబాసుపాలు కార్యక్రమం నిర్వహించి, అందులో కూడా రూ. 120 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆధారాలను సేకరిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.




అమరావతి పేరుతో వచ్చే ఐదేళ్లలో ఐపీఎల్ క్రికెట్ జట్టును ప్రమోట్ చేయనున్నమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గల్లీ నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు క్రీడల ప్రోత్సహకానికి కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి వారిలో క్రీడాసక్తి పెంపొందించి ఉత్తమ క్రీడాకారులుగా రాణించేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా అవసరమైన క్రీడా మైదానాలు, స్టేడియంల నిర్మాణానికి పెద్దపీట వేస్తామన్నారు. క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ స్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహంపై సీఎంతో చర్చిస్తామన్నారు.

అలాగే క్రీడాకారులకు నకిలీ సర్టిఫికెట్ల వల్ల నష్టం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, సర్టిఫికెట్ల కుంభకోణంపై విచారణ చేసి అసలైన క్రీడాకారులకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. క్రీడలకు ప్రధాన్యత ఇవ్వడంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండ విద్యార్థులు ఆడుకోవడానికి ఒక గంట సమయం కేటాయించేలా టైం టేబుల్ ఏర్పాటు ఉండేలా ఆదేశాలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే క్రీడామైదానాలు లేని ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు ఇస్తామని, అవసరమైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం సాధించాలంటే క్రీడలు జీవితంలో భాగం కావాలన్న నినాదమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పెర్కొన్నారు.

క్రీడాపరంగా ప్రధాన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. దేశ బడ్జెట్ లో క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని, సీఎం చంద్రబాబు సహకారంతో మన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపీలో గోపిచంద్ వంటి మేటీ క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు అకాడమి ఏర్పాటుకు తోడ్పాడు అందించడంతో దేశం గర్వించే క్రీడాకారులను తయారుచేయగలిగారని, అదేవిధంగా అమరావతి, వైజాగ్ లలో అకాడమి ఏర్పాటుకు చంద్రబాబు భూమి కేటాయిస్తే గత వైసీపీ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి క్రీడలకు అన్యాయం చేసిందన్నారు.

కొత్త స్పోర్ట్స్ పాలసిపై సీఎం చంద్రబాబుతో చర్చించి త్వరలోనే విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో అనుమతి లేని క్రీడా అకాడమీల అనుమతులు రద్దు చేస్తామని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నిర్వహణ కార్పొరేషన్ పరిధిలో ఉందని, దీంతో గత ప్రభుత్వం కేవలం రాజకీయ కార్యక్రమాలకు ఎక్కువగా ఉపయోగించిందని, శాప్ పరిధిలోకి వచ్చే విధంగా కార్పొరేషన్ అధికారులతో చర్చిస్తామన్నారు.

అలాగే పే అండ్ ప్లే జీవో వల్ల ఇబ్బందులుంటే దానిపై చర్చించి నిర్ణయం తీసు కుంటామని మంత్రి రాంప్రసాద్ అన్నారు. సమా వేశంలో శాప్ అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 13, ఆగస్టు 2024

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# మంత్రులు అనగాని, గొట్టిపాటి



**తిరుమల, ఆగస్టు 12,మహానాడు:**

తిరుమల శ్రీవారిని నేటి సోమవారం ఉదయం రెవెన్యూ, విద్యుత్ శాఖ మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ వి ఐ పీ విరామ సమయంలో దర్శించుకుని ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు ప్రజలందరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా, సస్య శ్యామలంగా ఉండాలని కోరుకున్నానని, గతంలో జరిగినటువంటి అన్యాయాల వలన ఇబ్బంది పడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలని ప్రజలందరూ ఏకతాటిపై ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేశారని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కూడా తిరుమలలో నేడు లక్ష మందికి పైగా మొక్కులు తీర్చుకోవడం స్వయంగా చూస్తున్నానని, గత ఐదు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోయామని 30 సంవత్సరాల వెనక్కి వెళ్ళామని, నష్టపోయిన కాలాన్ని తిరిగి పునర్నిర్మించుకోవడం కోసం మెరుగ్గా ముందుకెల్తూ భావితరాలకు మంచి చేయాలని లక్ష్యంతో గతంలో 2020 విజన్ తో ముందుకొచ్చారని, నేడు 2047 అనే విజన్తో ముఖ్యమంత్రి ముందుకెళుతున్నారని తెలిపారు.

రాష్ట్రమే కాదు దేశం కూడా మున్ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని తెలిపారు. తాను కూడా ముఖ్యమంత్రిని అనుసరిస్తూ రెవెన్యూ శాఖ తరపున రెవెన్యూ సదస్సులను పెట్టి గత ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అన్యాక్రాంతం అయినటువంటి భూములకు సంబంధించి రెవెన్యూ సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి 45 రోజులపాటు రెవెన్యూ సదస్సు నిర్వహించి అందులో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి భయపడుతున్నారని సమాచారం తమ వద్దకు వచ్చిందని, ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాంటి వారి కోసం ప్రత్యేకంగా కాల్ సెంటర్ పెట్టి వారి నుండి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. వందల సంవత్సరాలుగా అన్యాక్రాంతమైన అసైన్మెంట్ ల్యాండ్స్ ను పరిశీలించి వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా తిరుమల శ్రీవారిని దర్శించుకొనుటకు తాను, రెవెన్యూ శాఖ మంత్రి వచ్చామని ప్రజలకి మంచి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని తాము కూడా వారి మార్గంలోనే వెళ్లి, ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పరిపాలనను కొనసాగిస్తామని, గత ప్రభుత్వం చేసినటువంటి పొరపాటులు సరిదిద్దుకుంటూ ముందుకెళతామని తెలిపారు.

గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క మెగా వాట్ విద్యుత్తు ఉత్పత్తి ఎక్కడ కూడా రాష్ట్రంలో జరగలేదని, విద్యుత్ చార్జీలను పరిశీలిస్తే ఏడు ఎనిమిది సార్లు పెంచారని, ప్రజలపై పెనుబారాన్ని మోపారని, రైతులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం, ప్రజలకు నాణ్యమైన విద్యుత్తునిస్తు వినియోగానికి తగ్గ విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉంటామని రైతులు నష్టపోయే విధంగా ఏ విధమైన నిర్ణయం తీసుకోబోమని తెలిపారు.

# అప్పుడు కలెక్షన్ సెంటర్లు... ఇప్పుడు కాల్ సెంటర్లు

- **కాలమైతే మీ ఖాతాలో.. కరువు వస్తె పకోడి ఖాతాలో వేసే నైజం మీది**
- **మీరు బస్సులు ఆర్డర్ చేస్తే .. మేము రిబ్బన్ కట్ చేశామా?**
- **మీ హయంలో ఒక్క బస్సు అయినా కొనుగోలు చేశారా?**
- **రుణమాఫీపై మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎదురుదాడి**




**హైదరాబాద్,మహానాడు:**

హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు అరకొరగా చేసిన పంట రుణమాఫీ కూడా 3 లక్షల మంది అర్హులైన రైతులకు అమలు కాలేదు. సాంకేతిక సమస్యలు చూయించి ఆ రైతులకు రుణాలను మాఫీ చేయలేదు. ఆ విషయం హరీష్ రావుకు కూడా తెలుసు. త్వరలో ఆ రైతులకు రుణమాఫీ చేస్తామని స్వయంగా పత్రికా ప్రకటన హరీష్ రావు విడుదల చేశారు. కానీ చేయలేదు.

రుణమాఫీ కాక, బ్యాంకులు వేలమంది రైతులను బ్లాక్ లిస్టులో పెట్టి కొత్త రుణాలు పుట్టకుండా చేశాయి. అప్పుడు హరీష్‌రావు ఎక్కడున్నారు? ఏ కలుగులో దాచుకున్నారు? అవమానాలు భరించలేక మహబూబాబాద్‌లో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కనీసం హరీష్ రావు పరామర్శించాడా..?

అప్పుడే హరీష్ రావు కాల్ సెంటర్ పెట్టుకొని ఈ పని చేసి ఉంటే బాగుండేది. ఇప్పుడు మా ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తుంది. ఇప్పటికే లక్ష రూపాయలు, లక్షా 50 వేల రూపాయల వరకు రుణమాఫీ పూర్తి చేశాం. సాంకేతిక లేక ఇతర సమస్యలతో రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్నదాతలకు హామీ ఇచ్చింది.

ఒక్క నెల రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రేషన్ కార్డు లేని వాళ్ళకి, సాంకేతిక సమస్య ఉన్నవాళ్లకి రుణమాఫీ చేస్తామని చెప్పాము. అందుకే రైతులు నిశ్చింతగా ఉన్నారు. వాళ్ళకి లేని తొందర హరీష్ రావుకి ఎందుకు..? సకాలంలో రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం.

మీ హయాంలో పంటల బీమా లేదు దీనివల్ల రైతులకు పంట నష్టపరిహారం అందలేదు. దీంతో చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చి అడ్డా మీద కూలీలుగా మారారు. అప్పుడే కాల్ సెంటర్ పెట్టి ఉంటే రైతులకు ఎంతో కొంత లబ్ది జరిగేది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు కాల్ సెంటర్ పెడితే ఏం లాభం.

మేము ఆరు చందమామలు పెట్టాం మూడు సూర్యులను పెట్టాం. కాంగ్రెస్ ఆగం చేస్తున్నట్లు మీరు మాట్లాడుతున్నారు. మీరు బస్ లు ఆర్డర్ లు చేస్తే.. మేము రిబ్బన్ కట్ చేశామా?మీ హయంలో ఒక్క బస్సు అయినా కొనుగోలు చేశారా?ఒకవేళ అదే నిజమైతే మీకే క్రెడిట్ ఇస్తాం. కానీ మీరు తెచ్చిన ఆరు లక్షల కోట్ల అప్పులకు ఎవరు వడ్డీలు చెల్లిస్తున్నారు? అది కూడా మీరే చెల్లించండి ఆ క్రెడిట్ కూడా మీరే తీసుకోండి.

కాలమైతే మీ ఖాతాలో.. కరువు వస్తే పక్కోడి ఖాతాలో వేసే నైజం మీది. అప్పులకైతే బాధ్యత వహించారట. అభివృద్ధి కార్యక్రమాలు మాత్రం మాయే అని డబ్బా కొట్టుకుంటున్నారు. ఇదేమి రాజకీయం..?ఇరిగేషన్ మంత్రిగా, ఆర్థిక మంత్రిగా, మార్కెటింగ్ శాఖ మంత్రిగా, మైనింగ్ మంత్రిగా, ఆరోగ్య శాఖ మంత్రిగా అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించడంలో కీలక పాత్ర పోషించిన హరీష్ రావు ఇప్పుడు కాల్ సెంటర్ లో అంటూ కహానీలు చెప్తున్నాడు. అప్పుడు కలెక్షన్స్ సెంటర్లు ఇప్పుడు కాల్ సెంటర్లు.రేపు రోడ్డు సెంటర్‌లో నిలబడాలి. ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా మీ అహంకారం మాత్రం తగ్గలేదు.






# వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

- **బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత**

**కొరియా:** వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృత్తికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకుసంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్ కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

## 'వేదాద్రి -కంచల'కు మరమ్మతులు చేపట్టి..

# అన్నదాతను ఆదుకోండి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**



**నందిగామ, మహానాడు:**

వేదాద్రి -కంచల ఎత్తిపోతల పథకానికి వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి వసతి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రైతు సంఘం, కౌలు రైతుల సంఘాల ఆధ్వర్యంలో వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకాన్ని రైతులు, రైతు సంఘాల నేతలు పరిశీలించారు. అనంతరం నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీఓకి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమూలు సైదులు మాట్లాడుతూ 2004లో ప్రారంభమైన వేదాద్రి -కంచల ఎత్తిపోతల పథకం రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద పంపింగ్ స్కీమ్ అని అన్నారు. దీని కింద నాలుగు మండలాలు పరిధిలో 17, 866 ఎకరాల సాగు భూమి విస్తీర్ణంలో ఉన్నదన్నారు. 2018 నుండి మోటర్లు పాడైపోయి పనిచేయడం లేదని, సాగునీటి వసతి లేక రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

అప్పటి ప్రభుత్వం మరమ్మతుల కొరకు ఏడు కోట్లు అంచనా వేసిందని, గత ప్రభుత్వం అయిదేళ్ళలో సాగునీటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాల ఆందోళన ఫలితంగా ఎనిమిది కోట్ల 60 లక్షల మరమ్మతులు అంచనా వేశారని, అయినను పనులు ప్రారంభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.గోపాల్, వేల్పుల ఏసోబు, కర్రీ వెంకటేశ్వరరావు,బి లాజరు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, రైతు సంఘం నాయకులు తుమ్మల నాగేశ్వరరావు,గుదే నర్సింహా రావు, నల్లాని శ్రీనివాసరావు యస్ఎఫ్ఐ నాయకులు గోపి నాయక్, జె దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరున్నర లక్షల మంది పిల్లలకు ప్రభుత్వమే తల్లితండ్రులు

- **ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మా పార్టీ తరపున అధ్యయన కమిటీ**
- **మేము రాజకీయం చేయాలనుకోవటం లేదు**
- **ప్రభుత్వం బేషజాలకు పోవద్దు**
- **ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడకుండా విద్యార్థులకు మంచి చేయాలని ప్రభుత్వానికి సూచన**
- **మిగతా విద్యార్థుల తల్లితండ్రులకు గర్భశోకం మిగల్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
- **ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు చనిపోవటంపై కేటీఆర్ ఆవేదన**



**ఎల్లారెడ్డిపేట,మహానాడు:**

ఇటీవల పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుకు గురై మృతి చెందిన విద్యార్థి అనిరుధ్ కుటుంబ సభ్యులని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో పరామర్శించిన అనంతరం మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ఏమన్నారంటే... అనిరుధ్ అనే చిన్నారి మరణం ఆ తల్లితండ్రులతో పాటు ప్రతి ఒక్కరిని తీవ్రంగా బాధిస్తోంది. ఇలాంటి సంఘటనలకు సంబంధించి రాజకీయాలు వద్దు. మన అందరికీ కుటుంబాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులను కోల్పోతే ఎంత బాధ ఉంటదో అర్థం చేసుకోగలం. ఈ 8 నెలల కాలంలో 36 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారు.

కొందరు విషాహారం తిని, మరికొందరు పాముకాట్ల కారణంగా, ఇంకొందరు విద్యార్థులు అనుమానాస్పదంగా చనిపోవటం బాధాకారం. చనిపోవటమే కాదు 500 వందల పిల్లలు విషాహారం తిని హాస్పిటల్ లో జాయిన్ అయ్యే పరిస్థితి వచ్చింది. పిల్లలు బాగుండాలి, వారు ప్రపంచంతో పోటీ పడే విధంగా చదువుకోవాలని మనం వెయ్యికి పైగా గురుకులాలు పెట్టుకున్నాం.వాటిని ఇంటర్ కాలేజ్ లు, డిగ్రీ కాలేజ్ లు గా కూడా అప్ గ్రేడ్ చేసుకున్నాం.

ప్రభుత్వం సంక్షేమ పాఠశాలు, సంక్షేమ వసతుల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే తల్లితండ్రి మాదిరిగా బాధ్యత తీసుకోవాలి. ఈ విషయంలో రాజకీయం వద్దు. చనిపోయిన 36 మంది విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. మిగతా తల్లులకు కూడా మళ్లీ ఇలాంటి గర్భ శోకం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రతి తల్లితండ్రులు తమ పిల్లల భవిష్యత్ మీద ఎంతో ఆశపెట్టుకుంటారు. అలాంటి వారి పిల్లలు చనిపోతే మొత్తం వాళ్ల ఆశలే లేకుండా పోతాయి. ఈ విషయంలో మేము రాజకీయం చేయాలనుకోవటం లేదు. ప్రభుత్వం బేషజాలకు పోవద్దు. గతంలో గురుకులాలను అద్భుతంగా తీర్చిదిద్దిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మా పార్టీ తరపున ఒక అధ్యయన కమిటీ వేస్తున్నాం.

ఒక 20 పాఠశాలలను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలను ఆయన ఐదారు రోజుల్లో నివేదిక ఇస్తారు. ప్రభుత్వానికి సూచనలు చేసే మంచి ఉద్దేశంతోనే ఈ పని చేస్తున్నాం. దీన్ని రాజకీయంగా భావించవద్దు. పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరముంది. గతంలో మేము బాసరలో విద్యార్థులకు ఫుడ్ విషయంలో భరోసా ఇచ్చాం. కలెక్టర్లు, అధికారులు సంక్షేమ హాస్టల్స్ సర్ ప్రైజ్ విజిట్ చేసి ఫుడ్ నాణ్యత ఎలా ఉందో పరిశీలించాలి. ప్రతి పాఠశాల ఆవరణలను శుభ్రం చేయించండి. ఈ పిల్లలు మన పిల్లలు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న ఆరున్నర లక్షల మంది పిల్లలకు ప్రభుత్వమే తల్లితండ్రులు. ప్రభుత్వం ఈ బాధాకరమైన పరిస్థితిని అర్థం చేసుకోని మంచి చేయాలని కోరుతున్నా.









అమలాపురంలో రైతులకు చెక్కులు పంపిణీ కార్యక్రమానికి వెళ్తున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి కొత్తపేట నియోజక వర్గం ఈతకోట కూడలి వద్ద జనసేన, టిడిపి, బీజేపీ నేతలు ఘనస్వాగతం పలికారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, గిడ్డి సత్యనారాయణ, దేవవర ప్రసాద్, వేగుళ్ల జోగేశ్వర రావు, జనసేన నేతలు బండారు శ్రీనివాస్, వేగుళ్ల లీలాకృష్ణ, పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు నాదెండ్ల మనోహర్‌కి స్వాగతం పలికారు.

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 13, ఆగస్టు 2024

# నాటక రంగాన్ని కాపాడుకోవాలి

- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు ఆచంట వెంకటరత్నం నాయుడు విగ్రహావిష్కరణ
- నాటకాలు సమాజంలోని మార్పునకు ప్రతిబింబాలు
- అభిమానులు, ప్రేక్షకుల నాడి పట్టుకున్న కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుంది
- మార్పును స్వాగతిస్తూనే.. పాత విధానాలను తర్వాతి తరాలకు అందించడం అవసరమే
- సమాజంలోని జాఢ్యాలను పారద్రోలేందుకు ప్రభుత్వాలతో పాటు కళాకారుల చొరవ మరింత పెరగాలి
- పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపు



**విజయవాడ,మహానాడు:**

నాటకాలు సమాజంలోని పరిస్థితులను, వాస్తవ స్థితిగతులను ప్రతిబింబిస్తాయని, అలాంటి నాటకాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. స్వరాజ్య ఉద్యమ కాలానికి ముందు నుంచి సమాజంలోని అనేక జాఢ్యాలను రూపు మాపటంలో నాటకాలు కీలక పాత్ర పోషించాయని, ఈ బాధ్యతను ప్రభుత్వాలకే వదిలేయకుండా కళాకారుల చొరవ మరింత పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు.

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు ఆచంట వెంకటరత్నం నాయుడు విగ్రహాన్ని



ఆవిష్కరించిన ఆయన, తెలుగు నాటక రంగం మీద తమదైన ముద్ర వేసిన వెంకటరత్నం తెలుగు నాటక ఖ్యాతిని భారత దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అనేక వేదికల మీద ఇనుమడింపజేశారని పేర్కొన్నారు. అభినవ దుర్యోధనుడిగా ఆరున్నర దశాబ్దాల పాటు రంగస్థలంపై నటించి అనేక పురస్కారాలు సొంతం చేసుకున్న వారి స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనదని పేర్కొన్నారు.

అనేక భావజాలాలకు, అనేక సామాజిక ఉద్యమాలకు స్పందించడం, ఎప్పటికప్పుడు సామాజిక వాస్తవికతను విమర్శనాత్మకంగా ప్రతిబింబించడం నాటకాల్లో మనకు కనపడుతుందన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు, సినిమా వచ్చాక నాటకం బలహీన పడిందని చాలా మంది అంటుంటారని కానీ తాను ఆ వాదనతో ఏకీభవించడం లేదని స్పష్టం చేశారు. నాటక రంగం సింహావలోకనం చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని, సమాజాన్ని ప్రతిబింబిస్తూ, ప్రేక్షకుల నాడి పట్టుకున్న కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందన్నారు.

'మారే కాలంతోపాటే, మరెన్నో మార్పులు, ఇంకెన్నో ఆవిష్కరణలు చోటు చేసుకుంటాయి. ఈ నేపథ్యంలో మార్పును స్వాగతించడంతో పాటు, మంచి మార్పును తర తరాలకు నిలబెట్టుకోవలసిన అవసరం ఉంది' అని ఆయన సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ప్రక్రియలో మార్పులు రావాల్సిందేనన్న వెంకయ్యనాయుడు, స్వరాజ్య ఉద్యమ కాలంలో ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని బలంగా నాటేందుకు నాటకాలు ఎంతగానో కృషి చేశాయని గుర్తుచేశారు.

మహాత్మాగాంధీని సైతం నాటకం ఎంతో ప్రభావితం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సత్యహరిశ్చంద్ర నాటకం ద్వారా సత్యనిష్ఠ గొప్పతనాన్ని గాంధీజీ అలవర్చుకున్న విషయాన్ని ప్రస్తావించారు. షణ్ముఖ నాట్యమండలిని స్థాపించి, తులసీ జలంధర, మైరావణ, కురుక్షేత్రం, పాండవోద్యోగ విజయాలు తదితర నాటకాల ద్వారా దేశ విదేశాల్లో ఉన్న కళాభిమానులకు ఆచంట వెంకటరత్నం నాయుడు ఆనందాన్ని పంచారన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు, జలంధర, జరాసంధుడు, దుర్యోధనుడు, భీముడు, గయుడు, అశ్వత్థామ వంటి వందకు పైగా పౌరాణిక, చారిత్రక పాత్రల్లో ఒదిగిపోయి అనేక ప్రదర్శనలతో ప్రేక్షకాభిమానం సంపాదించుకుని జీవితాన్ని సార్థకం చేసుకున్నారన్నారు. అలాంటి మహనీయుల స్ఫూర్తిని కాపాడుకోవలసిన అవ సరం ఉందన్న ఆయన, ఈ విగ్రహావిష్కరణ ద్వారా వారి ప్రేరణబలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన రంగస్థల కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.31,532 కోట్ల పెట్టుబడులు

- దాదాపు 30750 కొత్త ఉద్యోగాలు
- 19 కంపెనీలతో సంప్రదింపులు.. ఒప్పందాలు
- విజయవంతంగా ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన

**హైదరాబాద్, మహానాడు:**

ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణ పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది.

అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి.

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈ నెల 3వ తేదీన అమెరికా పర్యటనకు బయల్దేరింది. ముఖ్యమంత్రి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్, మూడు రౌండ్ మీటింగ్లలో పాల్గొంది. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి.

ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, ఆమ్జెన్, జొయిటిస్, హెచ్సీఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మో ఫిసర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు



అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలు రాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందని అన్నారు.

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలిరావటం శుభసూచకమని అన్నారు.

అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# వెంకయ్య నాయుడుకి రైస్ మిల్లర్ల సంఘం సత్కారం

- సమస్యల పరిష్కారానికి చొరవ చూపినందుకు ధన్యవాదాలు తెలియజేసిన ప్రతినిధులు

**విజయవాడ,మహానాడు:**

రైసు మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కృషి చేశారని అఖిల భారత రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు సోమవారం స్వర్ణ భారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్లో వెంకయ్య నాయుడుని కలుసుకొని ధన్యవాదాలు తెలియజేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను గతంలో వెంకయ్య నాయుడుకి తెలియజేయగా వారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో పరిష్కారమయ్యాయని



సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం వెంకయ్య నాయుడుని కలిసి ఆయనను సత్కరించారు.

# వకుళ మాత శ్రీవారి కృప ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నా

- ఈ నెల 15న రెవెన్యూ సదస్సు ఫార్మల్ లాంచింగ్
- 16 నుండి సెప్టెంబర్ 30 వరకు క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సదస్సులు: రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్
- వకుళమాతను దర్శించుకున్న రాష్ట్ర రెవెన్యూ, విద్యుత్ శాఖా మంత్రులు

**తిరుపతి, ఆగస్టు 12,మహానాడు:**

రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా ప్రజల ముంగిటకు గ్రామాలకు అధికారులు వెళ్లి పరిష్కరించే విధంగా ఈ ఆగస్ట్ నెల 15 న ఫార్మల్ లాంచింగ్ చేసి ఈ నెల 16 నుండి సెప్టెంబర్ 30 వరకు కార్యక్రమాలు రెవెన్యూ శాఖ నుండి చేపడుతున్నామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

సోమవారం ఉదయం స్థానిక పేరూరు లోని వకుళమాత ను రెవెన్యూ శాఖామంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి, వకుళమాత అమ్మవారి కృప రాష్ట్రం పై ఎప్పుడు ఉండాలని కోరుకున్నానని అన్నారు.

అన్ని రంగాలలో గత ప్రభుత్వంలో వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్ళాలని రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని గెలిపించడం జరిగిందని, ఆ దిశగా ఒక ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా ప్రజల ముంగిటకు గ్రామాలకు రెవెన్యూ సంబంధిత అధికారులు వెళ్లి పరిష్కరించే విధంగా ఈ ఆగస్ట్ నెల 15న



ఫార్మల్ లాంచింగ్ చేసి ఈ నెల 16 నుండి సెప్టెంబర్ 30 వరకు కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాలు రెవెన్యూ శాఖ నుండి చేపడుతున్నామని తెలిపారు.

గత ప్రభుత్వంలో రియల్ టైమ్ గవర్నెన్స్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, మన ప్రభుత్వంలో రియల్ టైమ్ గవర్నెన్స్ , కాల్ సెంటర్లు అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా కొత్త కార్యాచరణ చేయనున్నామని తెలిపారు

# చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్‌లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**విజయవాడ,మహానాడు:**

చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత తెలిపారు. నగరంలోని మారిస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎగ్జిబిషన్ లో ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి నేతన్నలను పలుకరించారు. ఏయే రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేశారు.. రోజూ ఎంత మేర అమ్మకాలు అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ నెల ఏడో తేదీన గాంధీ బునకర్ మేళా పేరుతో చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారన్నారు. ఈ వస్త్ర ప్రదర్శన ఈ నెల 20 తేదీ వరకు నిర్వహించాలని తొలుత నిర్ణయించామని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎగ్జిబిషన్‌ను మరోవారం రోజుల పాటు పొడిగించ నున్నట్లు మంత్రి తెలిపారు.

చేనేత వస్త్రాల అమ్మకాల్లో దళారుల ప్రమేయం లేకుండా, నేతన్నలకు మేలు కలగజేయాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పెరిగేలా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వస్త్ర ప్రదర్శనలు(ఎగ్జిబిషన్‌లు) నిర్వహించినున్నట్లు తెలిపారు. నేతన్నలకు శిక్షణ ఇచ్చి ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాలు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**మరోవారం పాటు ఎగ్జిబిషన్ పొడిగింపు**

ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే ఆనందంగా





ఉందని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు రూ.20 లక్షల మేర అమ్మకాలు జరుగుతుండడాన్ని దృష్టిలో పెట్టుకొని మరో వారంరోజుల పాటు ఎగ్జిబిషన్ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

**చీరలు కొనుగోలు చేసిన మంత్రి**

వస్త్రప్రదర్శనను పరిశీలించడానికి మంత్రి సవిత మూడు చీరలు కొనుగోలు చేశారు. ఆప్కో స్టాల్ దగ్గర 2 చీరలు, చీరాల స్టాల్ దగ్గర డ్రెస్ మెటీరియల్ మంత్రి కొనుగోలు చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు.

**వస్త్ర ప్రదర్శన అద్భుతం**

వస్త్ర ప్రదర్శనకు వచ్చిన కొనుగోలు దారులతో మంత్రి సవిత ముచ్చటించారు. వస్త్ర ప్రదర్శన వల్ల మేలు కలిగిందా..అన్న మంత్రి ప్రశ్నకు కొనుగోలు దారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శన వల్ల నాణ్యమైన వస్త్రాలు కొనుగోలు చేసే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన బాగుందని, ఇకపై మరిన్ని చేనేత వస్త్ర ప్రదర్శనలు నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు.

**సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించిన మంత్రి**

కొనుగోలుదారులకు, నేతన్నలకు ఆహ్లాదం కలిగించేలా రోజూఆడిటోరియంలో ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత ప్రదర్శనను పరిశీలించడానికి మంత్రి సవిత సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పలువురు కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, ఆప్కో ఎండీ పవన్ మూర్తి, జేడీ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# సకల జీవులకు ఈ భూమిపై జీవించే హక్కు ఉంది

- అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ

**బెంగళూరు,మహానాడు:**

ఈ భూమి మనుషులకు మాత్రమే ఆవాసం కాదనీ, సకల జీవులకు ఈ భూమిపై జీవించేహక్కు ఉందనే సత్యాన్ని గుర్తించాలని అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ప్రపంచ ఏనుగు దినోత్సవాన్ని(ఆగస్టు 12) పురస్కరించుకుని కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో నిర్వహించిన "ఇంటర్నేష నల్ కాన్ఫరెన్స్ ఆన్ హ్యూమన్-ఎలిఫెంట్ కాన్ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్" సదస్సులో అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండా సురేఖ పాల్గొన్నారు.

ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ, వాటి సంరక్షణ, నిర్వహణ పై అర్థవంతమైన చర్చ జరిగేందుకు కర్నాటక ప్రభుత్వం ఏనుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సదస్సును చేపట్టడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.

ప్రకృతి పరిరక్షణ, సహజ వనరుల నిర్వహణ రంగంలో పనిచేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్






కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (IUCN) ఆసియా ఏనుగులను అంతరించి పోతున్న వన్యప్రాణుల జాబితాలో చేర్చడం మానవ వైఫల్యాన్ని నిరూపిస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. దంతాల కోసం ఏనుగులను క్రూరంగా వేటాడటం, అటవీ భూములు, నీటి వనరుల ఆక్రమణ, అడవుల నిర్మూలనతో ఏనుగులు ఆవాసం కోల్పోయి, ఆహార సేకరణ కోసం వలసపోతూ ప్రమాదాలను ఎదుర్కంటున్నాయని మంత్రి ఆవేదనను వ్యక్తం చేశారు.

ఏనుగుల ఆవాసాల్లో అటవీసంపదను, నీటి వనరులను మెరుగుపరచడం, ఏనుగులు పంట పొలాల్లోకి, జనావాసాల్లోకి వచ్చినపుడు సంయమనంతో వ్యవహరించడం ద్వారా అవి ప్రమాదాలకు లోనుకాకుండా నివారించవచ్చునని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటకరాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె. శివ కుమార్, అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రే, పలు రాష్ట్రాల అటవీ శాఖా మంత్రులు, పలువురు దేశ, విదేశాలకు చెందిన అటవీరంగ నిపుణులు, రీసర్చ్ స్కాలర్‌లు, పలువురు పౌర సమాజ సంస్థలకు చెందిన ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 13, ఆగస్టు 2024


## మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

◆ మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, మహానాడు:** దేశ స్వతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని భావితరాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అసువులు బాసిన తెనాలికి చెందిన ఏడుగురు అమరవీరులకు చిహ్నంగా ఏర్పాటు చేసిన స్థూపాలకు మంత్రి మనోహర్ ,అధికారులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళు



లర్పించారు. తెనాలి పురపాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలిత స్థానిక గాంధీ చౌక్ నుండి ఎన్‌సీసీ క్యాడేట్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు జాతీయ జెండాను చేత పట్టుకుని ర్యాలీగా రణరంగ చౌక్ కు చేరుకున్నారు. అనంతరం భరతమాతకు వందన సమర్పణ చేసి అమరవీరుల స్థూపాలకు మంత్రి మనోహర్,



జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పలు వురు పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర చరిత్రలో తెనాలికి ప్రత్యేక స్థానం ఉంది.

క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా గాంధీజీ పిలుపు మేరకు తెనాలిలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏడుగురు అమరవీరులయ్యారు. స్వాతంత్రం కోసం అమరులైన వారిని గుర్తించుకునే విధంగా భారతదేశంలో ఎక్కడ జరగనీ విధంగా ఈ రోజు అమరవీరుల స్థూపాల వద్ద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాం.. ప్రతి సంవత్సరం భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా నిర్వహిస్తున్నాం. స్వాతంత్రం కోసం గాంధీజీ పిలుపు మేరకు తెనాలి ప్రాంతానికి చెందిన ఎంతోమంది ఆస్తులను కుటుంబాలను ప్రాణాలను త్యాగం చేశారు.. ఆ మహనీయులను స్మరించుకోవడం భారత పౌరులుగా బాధ్యత, మహనీయులన త్యాగాలను భావితరాలు గుర్తించుకోవాలి. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని మన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.




## ఎయిడ్స్ వ్యాధి కట్టడి "మీకు తెలుసా?"

◆ పూర్తి అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ

◆ ఎయిడ్స్ నుండి రక్షణకు క్రమశిక్షణా జీవితమే మార్గం : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**విజయవాడ,మహానాడు:**

ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని క్రమశిక్షణా జీవితమే ఎయిడ్స్ వ్యాధి రక్షణకు ఏకైక మార్గమని, వ్యాధి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపకుండా మనోధైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అన్నారు.

నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మొగల్రాజపురం సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన హెచ్ఐవి అండ్ ఎస్‌టిఐ (సెక్స్‌వల్లీ ట్రాన్స్‌మీటెడ్ ఇన్‌ఫెక్షన్స్) అవగాహనలో భాగంగా "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ జి. సృజన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహ్మమారి భూతం అనే భయం పోగొట్టి ప్రజల్లో ధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను దాదాపు 86 శాతం తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలలో మరింత అవగాహన కల్పించడం



ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని పూర్తి స్థాయిలో అరికట్టగలుగుతామన్నారు. గతంలో "పులిరాజుకు ఎయిడ్స్ వస్తుందా?" అనే ఒక్క నినాదం ప్రజలను ఎంతో ఆలోచింప చేయగలిగిందన్నారు. నేటి "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధి ఏవిధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అను గుణంగా ఆధునిక ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యంగా ప్రజలు క్రమశిక్షణ జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలు, విచ్చలవిడి శృంగారానికి పాల్పడడం వంటి వాటికి దూరంగా ఉండడం ఉత్తమమైన మార్గం అని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు.

స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్ డా. కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్‌వ్యాధి పూర్తి స్థాయిలో నివారించేందుకు "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం ఒక "థీమ్"ను తీసుకుని ఎనిమిది వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

2023-24 సంవత్సరంలో ఎయిడ్స్ వ్యాధి మరణాల రేటును 76.04 శాతానికి తగ్గించగలిగామని, అవగాహన సదస్సుల ద్వారా 90 శాతం మరణాలను అరికట్టడంతో పాటు నూరు శాతం ఎయిడ్స్ నివారించాలన్నదే లక్ష్యమన్నారు. వ్యాధి బారిన పడిన వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని, మందులను అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. సృజన ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా భాధ్యత కలిగిన పౌరునిగా పరిపూర్ణ చైతన్యంతో మానవతా వాధిగా ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని... మనసా వాచా కర్మణతో అన్ని విషయాలలో ముందుంటానని.. నాతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటివారు మీకు తెలుసా కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కెఎల్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అహుతులను ఆలరించాయి.

కార్యక్రమంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్లు డా.కామేశ్వర ప్రసాద్, డా.మంజుల, డా. భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ డా. సరస్వతి దేవి, కో- ఆర్డినేటర్ డా. రాజేంద్రప్రసాద్, డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారిణి డా.జి. ఉషారాణి, నెహ్రు యువ కేంద్ర జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ రామ్, యువజన సర్వీసుల శాఖ జిల్లా మేనేజర్ సుబ్బారావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్ పాల్గొన్నారు.

## ప్రజాసేవే పరమావధిగా దర్శికి అభివృద్ధిని పరిచయం చేద్దాం..

◆ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భవిష్యత్తుకు లోకేష్ భరోసా

◆ లోకేష్‌ను కలిసి దర్శి ప్రగతిపై చర్చించిన టీడీపీ ఇన్‌చార్జి

**దర్శి, మహానాడు:**

ఓడిపోయానని కుంగిపోవద్దు. ఎక్కడైతే మనం ఓటమిని చవిచూశామో అక్కడే గెలిచిచూపిద్దాం.. ఇందుకు నన్నే స్ఫూర్తిగా తీసుకుని పనిచేయండి. మీ రాజకీయ భవిష్యత్తుకు నాది భరోసా. మీరు దర్శి నియోజకవర్గానికి అభివృద్ధిని పరిచయం చేసి చూపండి... అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి భరోసానిచ్చారు. సోమవారం ఆమె నారా లోకేష్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



### దర్శి అభివృద్ధికి ప్రణాళిక

దర్శి అభివృద్ధి ప్రణాళికపై ఒక అంచనా నివేదిక అందించారు. ఆమెతోపాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డాక్టర్ వెంకటేశ్వరరావు, రమేష్‌లు దర్శి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి పై లోకేష్ తో చర్చించారు. దర్శి ప్రాంతంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని.. శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ నిమిత్తం దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ వంటి జోన్ ఏర్పాటు మంచిదని లోకేష్ దృష్టికి తెచ్చారు.

### మౌలిక సదుపాయాల కల్పనపై సర్వే

దర్శి పట్టణంలో అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, రోడ్లు, డ్రెయినేజీ విస్తరణ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి, డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాలు, సాగర్ కాలువల మరమ్మతులు, అమృత పథకం ద్వారా ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీటి పంపిణీ తదితర అంశాలపై సర్వే అంచనాలను గొట్టిపాటి మంత్రి లోకేష్ దృష్టి కి తీసుకెళ్ళి చర్చించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కూడా ఒక మహిళా డాక్టర్ గా, మహిళా నాయకురాలిగా దర్శి నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చూరగొని టీడీపీ పార్టీ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.

### సమస్యల పరిష్కారానికి లోకేష్ హామీ

కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ సారథ్యంలో ప్రజా సంక్షేమ పథకాలు దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. రెండు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం అనేక అద్భుతాలు చేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అందరూ పనిచేయాలని ఆమేరకు ముందుకు పోవాలని లక్ష్మి కి నారా లోకేష్ భరోసానిచ్చారు. కూటమి పక్ష నేతగా ఇకనుంచి ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి దర్శి నియోజకవర్గ అభివృద్ధిని తీర్చి దిద్దాలన్నారు.

ఎన్నికలకు ముందు దర్శి నియోజకవర్గంలో తాను నిర్వహించిన యువగళం పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని లోకేష్ హామీనిచ్చారు. ఈమేరకు లోకేష్ కు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుటుంబం కృతజ్ఞతలు తెలిపి.. తమకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

## అమరలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే ప్రవీణ్ విశేష పూజలు

శ్రావణమాసం సందర్భంగా సోమవారం అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. విశేష పూజల అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్న ప్రవీణ్ దంపతులు.

\- అమరావతి, మహానాడు







## ప్రజా సమస్యల పరిష్కారంపై పరిటాల సునీత వినూత్న కార్యక్రమం

◆ ప్రతి రోజు ఒక్కో మండలంలో గ్రీవెన్స్

◆ తొలిరోజు చెన్నేకొత్తపల్లి గ్రీవెన్స్‌లో పెద్ద ఎత్తున సమస్యలు

◆ భూములు, రేషన్ కార్డులు, పింఛన్ల సమస్యలే అధికం

◆ తాగునీరు, విద్యుత్ సమస్యలపై వినతులు

◆ కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపిన సునీత

◆ మరికొన్నింటిని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశం

**వెంకటాపురం,మహానాడు:**

నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన పరిటాల సునీత.. ప్రజాసమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ముందుకెళున్నారు. ప్రతిరోజు సమస్యలు చెప్పుకునేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వెంకటాపురం లేదా అనంతపురం తరలివస్తు న్నారు. ఇది ప్రజలకు ఒకింత భారంగా మారింది. అందుకే ప్రజలవద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని సునీత భావించారు.

ఇందులో భాగంగా తొలిరోజు చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరితో నేరుగా సునీత మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ.. ఆన్ లైన్ లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఎమ్మెల్యే ముందు వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు.. గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరి కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విషయంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయి.

వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలువురు వినతులు అందజేశారు. చెన్నేకొత్తపల్లి గ్రామంలో పశువుల సంత ఏర్పాటు చేయాలని.. బీసీ కాలనీలో ఆలయ నిర్మాణం, స్థానిక ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, వైద్యులను నియమించాలని ప్రజలు ఎమ్మెల్యేకు వినతి



పత్రాలు సమర్పించారు. తాగునీటి సమస్య, నూతన గృహాలు మంజూరు తదితర సమస్యలు ఎక్కువగా కనిపించాయి.

వీటిలో కొన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. బడ్జెట్ కు సంబం ధించిన అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేపడుతామని సునీత అన్నారు.

ఇక నుంచి ప్రతి మండలంలోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తామని.. ప్రజలు వారి మండలానికి వచ్చినప్పుడు సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. మంగళవారం రోజు కనగానపల్లిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 13, ఆగస్టు 2024

## దర్గా ధర్మకర్త కొడుకు డ్రగ్స్ కేసులో అరెస్ట్!



**గుంటూరు, మహానాడు:**
నగరంపాలెం మస్తానయ్య దర్గా ధర్మకర్త రావి రామ మోహనరావు కొడుకు రావి సాయి డ్రగ్స్ సరఫరా కేసులో అరెస్ట్ అయ్యాడు. నిందితుడిని ఏపీ సెబ్ పోలీసులు, గుంటూరులో అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తరలించారు. హీరో రాజ్ తరుణ్ – లావణ్య డ్రగ్స్ సప్లయర్ రావి సాయి అని భావిస్తున్నారు. హైదరాబాద్ వరలక్ష్మి టిఫిన్ సెంటర్ డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ నిందితుడికి డ్రగ్స్ అందించినట్టు గుర్తింపు. ఇంకా... ఢిల్లీ నుండి డ్రగ్స్ తీసుకొస్తున్నట్టు నిర్ధారించారు. కాగా, సాయి ఫోన్ లో అనేకమంది అమ్మాయిల వీడియోలు లభ్యమయ్యాయి. వీడియోలు చిత్రీకరించి వారిని బ్లాక్ మెయిల్ చేసేవాడగా చెబుతున్నారు.

# పరువు తీస్తున్నారు 'బాబూ'!

### సోషల్‌మీడియాతో యమ డేంజర్

ఇప్పుడు పార్టీలు–ప్రభుత్వాలతో ఉన్న అనేక రకాల మొహమాటాలతో పత్రికలు–చానెళ్లు రహస్యాలను బయటపెట్టకపోవచ్చు. కానీ నాలుగుగోడల మధ్య జరిగిన రహస్యాలను, నిమిషాల్లో బయటప్రపంచానికి చెప్పే సోషల్‌మీడియా ఉందని ప్రజాప్రతినిధులు మర్చిపోవడమే విచిత్రం. ప్రస్తుతం రాష్ట్రంలో వెలుగుచూసిన అనేక వ్యవహారాలన్నీ సోషల్‌మీడియా పుణ్యమే. పార్టీ కార్యకర్తలు నిర్వహించే సోషల్‌మీడియా, ఇప్పుడు ప్రధాన మీడియా కంటే చాలా వేగంగా వెళుతోంది. సోషల్‌మీడియాలో పార్టీ కార్యకర్తల మనోభావాలను గమనించిన తర్వాత, ప్రభుత్వం దిద్దుబాటుకు దిగిన సందర్భాలెన్నో. ఐఏఎస్ నుంచి సీఐలను కూడా మార్చాల్సివచ్చింది. అసలు ఇప్పుడు ప్రధాన మీడియాలో వచ్చే కథనాలన్నీ, సోషల్‌మీడియాలో రోజంతా ప్రపంచం చుట్టివచ్చిన తర్వాత వస్తున్నవే. అంత ప్రాధాన్యం ఉన్న సోషల్‌మీడియా ప్రమాదాన్ని.. ప్రజాప్రతినిధులు గమనించి జాగ్రత్తగా ఉండకపోతే, పార్టీ నష్టపోతుందని మాజీ మంత్రులు హెచ్చరిస్తున్నారు.

(మొదటిపేజీ తరువాయి..)

చేస్తున్నారా?.. జగన్ సర్కారుకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుతో ఒళ్లు దగ్గరపెట్టుకుని పనిచేస్తున్నారా?.. ఆ పార్టీ ఎమ్మెల్యేల దారిలోనే నడుస్తూ చంద్రబాబునాయుడు పరువు తీస్తున్నారా అంటే.. చాలా నియోజకర్గాలలో కూటమి శ్రేణుల నుంచి, దానికి అవుననే సమాధానం వస్తోంది.

విజయం తెచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టం. గెలవడం కష్టం కాకపోయినా శ్రమిస్తే గెలవవచ్చు. కానీ దాన్ని కాపాడుకోవడమే కష్టం. గతానుభవాలు, భారీ మెజారిటీలతో దక్కిన గెలుపును కాలదన్ని, కొందరు ఎమ్మెల్యేలు అడ్డదారుల్లో పయనిస్తున్నారన్న ఆందోళన కూటమి శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

ప్రధానంగా కొద్దిరోజుల నుంచి అనేక నియోజకవర్గాల్లో తెరిచిన పేకాట క్లబ్బులు, పార్టీ పరువు తీస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుంటూరు నగ రంలో రోడ్డుపైనే.. టీడీపీ–వైసీపీ నేతలు కలసి అనధికారికంగా పేకాట క్లబ్ ప్రారంభించడం పార్టీ శ్రేణులను నివ్వెరపరుస్తోంది. దీనికి పైస్థాయిలో పోలీసుపెద్దల ఆశీస్సులున్నాయన్న ప్రచారం జరుగుతోంది.

నిజానికి జగన్ ఐదేళ్ల జమానాలో..రాజధాని గుంటూరులో పేకాట క్లబ్ తెరిచేందుకు ఆ పార్టీ నేతలు సైతం ధైర్యం చేయలేకపోయారు. అప్పట్లో పార్టీని శాసించిన ఓ ఎమ్మెల్సీ ఎంత ప్రయత్నించినా అవి ఫలించలేదు. అలాంటిది కూటమి సర్కారులో అనధికార క్లబ్ ప్రారంభం కావడం, అందులో వైసీపీ నేతల పెట్టుబడులు ఉండటం కూటమి శ్రేణులను నివ్వెరపరుస్తోంది.

గత ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ భ్రష్టుపట్టి, ప్రతీ రంగంలో దోపిడీ జరిగినప్పటికీ.. పేకాట క్లబ్‌లపై మాత్రం కఠినంగా వ్యవహరించారు. అప్పట్లో గుడివాడ, రేపల్లె, మాచర్ల, నెల్లూరు జిల్లాలో ఉధృతంగా.. చిలకలూరిపేటలో కొద్దినెలలు పేకాట క్లబ్బులు నడిచాయి. రేపల్లెలో మోపిదేవి కుటుంబమే బోట్లు ఏర్పాటుచేయించి, పేకాట నిర్వహించేదన్న ఆరోపణలుండేవి. ఇక మాచర్లలో సైతం పిన్నెల్లి అనుచరులు అనధికార క్లబ్బు నడిపేవారన్న ఆరోపణలుండేవి. ఈ రెండు ప్రాంతాలకు తెలంగాణ, గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పేకాటరాయుళ్లు తరలివచ్చేవారు.

చిలలూరిపేటలో నాటి ఎమ్మెల్యే రజనీ అనుచరులు, ఏకంగా అపార్టుమెంటు తీసుకుని పేకాట నిర్వహించారు. ఆ తర్వాత దానిని కూడా మూయించేశారు. ఇవి మినహా రాష్ట్రంలో పేకాట క్లబ్బులు ప్రారంభమైన దాఖలాలు లేవు. చివరకు వ్యాపార–రాజకీయ ప్రముఖులుండి, పేకాటకు పేరున్న గుంటూరులోని రెండు పెద్ద క్లబ్బులో కూడా పేకాట మూత పడింది. పేకాట క్లబ్బుల విషయంలో నాటి జగన్ సర్కారు

ఏలూరు జిల్లా చాట్రాయి మండలం బూరుగూడెం గ్రామంలో పేకాట శిబిరంపై ఎస్సై స్వామి చాట్రాయి వారి యొక్క సిబ్బందితో నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 73,900 రూపాయలు, 02 మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకొని నలుగురుపై కేసు నమోదు చేశారు.



### యలమంచిలి, పెందుర్తిలో జనసేన రూటే సెప'రేటు'

విశాఖ జిల్లా పెందుర్తి–యలమంచిలి నియోజక వర్గాల్లో జనసేన ప్రముఖులది విభిన్న శైలి. అక్కడి సెజ్ నుంచి బయటకువెళ్లే ప్రతి లారీకి, వెయ్యిరూపాయల చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దానితో పారిశ్రామికవేత్తలంతా జనసేనాధిపతి పవన్‌కు ఫిర్యాదు చేశారట. ఇటీవల నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేల భేటీ తర్వాత.. ఈ వ్యవహారంపై పవన్ దృష్టి సారించారట.

తన దృష్టికి వచ్చిన వసూళ్ల ఫిర్యాదులను వారివద్ద ప్రస్తావించి, అగ్గిరాముడయినట్లు సమాచారం. ఇకపై అలా చేస్తే ఆ నియోజకవర్గాల్లో ఇన్చార్జిలను పెడతానని హెచ్చరించారట. అయితే ఆ విషయం పారిశ్రామికవేత్తలకు తెలిసిందని గ్రహించిన జనసేన ప్రముఖులు వారిని పిలిచి.. మాకు వార్నింగు ఇచ్చిన విషయం బయటకు తెలిస్తే లారీకి రెండు వేలు వసూలు చేస్తామని తమదైన శైలిలో వార్నింగులిచ్చినట్లు విశాఖ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

అయితే ఈ్యవహారాన్ని పారిశ్రామికవేత్తలు ఒక ఎంపీ దృష్టికి తీసుకువెళ్లిన నేపథ్యంలో.. ఆయన చంద్రబాబు–పవన్‌కు జనసేన నేతల వల్ల వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారట. తర్వాత పారిశ్రామికవేత్తలతో భేటీ నిర్వహించి, మీరు ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని అభయం ఇచ్చిన తర్వాత కూడా, లారీకి వెయ్యిరూపాయలు వసూలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అంత కఠిన వైఖరి ప్రదర్శించింది. ఆ వైఖరి మహిళలను మెప్పించింది.

అలాంటిది మళ్లీ రాష్ట్రంలో అనేకచోట్ల.. కూటమి ఎమ్మెల్యేల అనుమతితో, మళ్లీ పేకాట క్లబ్బులు ప్రారంభం కావడం కూటమి శ్రేణులను ఆందోళనపరుస్తోంది. ఎమ్మెల్యేల అనుమతికి లక్షల ధర పలికిందని.. సీఐల పోస్టింగు సందర్భంలో, ఫలానా పేకాట క్లబ్బు జోలికి వెళ్లకూడదన్న షరతుతోనే, వారికి సిఫార్సు లేఖలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.



ఇక రాజధాని గుంటూరు జిల్లాలో ఒక ఎమ్మెల్యే తన నియోజకవర్గ పరిధిలోని క్లబ్బులు, బార్లు, రియల్‌ఎస్టేట్ వెంచర్ల యజమానులను పిలిపించి.. మీ మీద చాలా ఫిర్యాదులు వస్తున్నాయని హెచ్చరించడం ద్వారా, పరోక్షంగా బేరాలకు దిగుతున్నారట. అయితే వారంతా గత ఎన్నికల్లో కూటమి విజయానికి పరోక్షంగా ఆర్థికసాయం చేసినవారేనంటున్నారు. చివరాఖరకు వీరు సెలూన్లు నడిపి జీవనం సాగించేవారు ఇల్లు కట్టుకుంటున్నా, విడిచిపెట్టడం లేదని కూటమి కార్యకర్తలు వాపోతున్నారు.

ఎన్నికల్లో అయిన ఖర్చును వాయువేగంతో రాబట్టుకునేందుకు కొందరు కూటమి ఎమ్మెల్యేలు, ఈవిధంగా అడ్డదారులు తొక్కి పార్టీపరువు తీస్తున్నారని సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ ఎమ్మెల్యేలు ఇలా అడ్డగోలుగా వ్యవహరించబట్టే ఓడిపోయారన్న స్పృహ లేకుండా.. కూటమి ఎమ్మెల్యేలు వ్యవహరించడం సరైంది కాదని, ఇది మొత్తం పార్టీ ఇమేజీకి డామేజీ అవుతుందని సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల 'జగనే నయం అన్న భావన ప్రజల్లో తలెత్తే ప్రమాదం లేకపోలేద'ని సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'మనం అధికారంలోకి వచ్చి ఇంకా 60 రోజులు కూడా కాలేదు. అప్పుడే ఇలాంటి పనులు చేయడం వల్ల జనంలో చులకన అవుతాం. బాబు–లోకేష్–పవన్–భువనేశ్వరి మేడం పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతుంటే చూడలే పోతున్నాం.

మొన్నటి ఎన్నికల్లో ఖర్చంతా దాదాపు పార్టీనే భరిం చింది. ఎంపీ అభ్యర్థులతో ఇప్పించింది. వైసీపీ వాళ్లు వారి అభ్యర్థులకు మనకంటే చాలా తక్కువ ఇచ్చారు. ఇక అభ్య ర్థులకు ఎక్కడ ఖర్చయింది? ఇలాంటి అనైతిక వ్యవహారాలు జనంలోకి వెళితే పార్టీ పలచన అవుతుంది. సార్ దీనికి చరమగీతం పాడకపోతే మళ్లీ జగన్ వచ్చి, ఈ పరిస్థితిని వాడు కునే ప్రమాదం ఉంద"ని గోదావరి జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి ఆవేదనతో వ్యాఖ్యానించడం ప్రస్తావనార్హం.









# పనిచేసే ఉద్యోగి ఎందుకు తీసుకోడు?

**- ఉద్యోగుల జీతభత్యాలు ఉచిత పథకాలు కావు**

**- ఏమీ చేయకుండానే మీరు ఇన్ని తీసుకుంటుంటే... పనిచేసేవాడు ఎందుకు తీసుకోకూడదు?**

**- ఉద్యోగుల మీద ఏడవడం ఆపండి**

**(జానకీదేవి, తణుకు)**

ఆత్మాభిమానం కలిగిన ప్రభుత్వ ఉద్యోగి ఆవేదన ఒక్కసారి అర్థం చేసుకోండి. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అంత సులభం కాదు. 30 సంవత్సరాలు అహెూరాత్రులు కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించుకున్న వారిని కామెంట్ చేస్తున్న వాళ్ళు ఒక్కసారి చదవండి.

ప్రభుత్వం తరపున ప్రజలకు పని చేసి పెడుతున్నందుకు జీతం తీసుకుంటున్నారు ఉద్యోగులు. అంతే తప్ప ఉద్యోగుల జీతభత్యాలు మీరు తీసుకుంటున్న ఉచిత పథకాలు కావు.

ప్రభుత్వానికి పని చేసి పెడుతున్నందుకు మేం జీతం తీసుకుంటున్నాం. మరి మీరు ఏం చేస్తున్నారని. ప్రభుత్వ పథకాల పేరుతో ఫ్రీగా ప్రభుత్వం నుండి డబ్బు తీసుకుంటున్నారో చెప్పగలరా? ఉచితాలు తీసుకునే వాళ్ళలో నిజంగా ఎంత మంది అర్హులు? వాళ్ళ వివరాలు బయటపెడితే అర్హత గురించి తెలుస్తుంది.

లక్షలాది మంది నుండి పదుల సంఖ్యలో మెరుగైన పనివాళ్లను (ఉద్యోగులను) ఎంపిక చేసుకుంటున్నపుడు మెరుగైన జీవితం ఇవ్వాలి తప్పదు. ఇరవై ముప్పై సంవత్సరాలు పాటు సరదాలు, సంతోషాలు ప్రక్కన పెట్టి, రాత్రి పగలు కష్టపడి సంపాదించిన విజ్ఞానం, నైపుణ్యం కలిగిన వ్యక్తులు ఊరకనే పనిలోకి (ఉద్యోగం లోకి) రారు. ప్రభుత్వం అయినా.., ప్రైవేట్ అయినా మెరుగైన నైపుణ్యం కలిగిన ఉద్యోగి కావాలంటే అంతే మెరుగైన జీతం చెల్లించాలి.

అనేక కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలు లక్షల్లో జీతాలు ఇస్తున్నాయ్ ఎందుకు? వాళ్లకు తెలివి లేకా? బయట ఐదు వందలు, ఆరువందల కూలికి అంతమంది దొరికితే ఆ ప్రైవేట్ వాళ్లకు పని లేక నెలకు లక్షలాది రూపాయల జీతాలు ఇస్తున్నారా?

విమర్శ చేయడం చాలా సులువు. వాస్తవాన్ని గ్రహించడం చాలా కష్టం.

ఒక్కడు ఎవడో లంచం తీసుకుంటే ఉద్యోగులు అందరూ లంచగొండ్లు, ఒక్కడు ఎవడో వడ్డీ వ్యాపారం చేస్తే ఉద్యోగులందరూ వడ్డీ వ్యాపారులు, ఒక్కడు ఎవడో రియల్ ఎస్టేట్ చేస్తే ఉద్యోగులు అందరూ రియల్ ఎస్టేట్ వ్యాపారులని అనుకోవడం అవివేకం. (మీరు చేసే వడ్డీ వ్యాపారాలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ఏ ఉద్యోగో పోటీ తగిలి ఉంటాడు. అందుకే ఏడుపు)

కష్టపడి పనిచేస్తే సంవత్సరానికి 12 నెలలు జీతం వస్తుంది. అందులో షుమారు రెండున్నర నెలల జీతాన్ని %టూాశ% గా చెల్లిస్తాడు. దాదాపు మరో రెండునెలల జీతాన్ని %భాఖీ, ూూ+ూ×% పేరుతో ప్రభుత్వం దగ్గరే ఉంచేస్తాడు. వీటికి తోడు ఉద్యోగులు చేసే అన్ని కొనుగోలు/లావాదేవీలపై 18% %+ూు% కడుతున్నారు. ఉద్యోగులు తప్ప మిగిలిన ఏ ఒక్కడూ నిజాయితీగా %ఖఇ% కట్టడు.

పదుల ఎకరాల భూములు, కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా, వాళ్లకు ఆసరా, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజ్ రియంబర్స్మెంట్, వివిధ సబ్సిడీలు, తెల్ల రేషన్ కార్డులు, చేయూతలు, పెన్షన్లు , రైతు భరోసాలు, వాహన మిత్రలు, నిరుద్యోగ భృతులు, పావలా వడ్డీకే రుణాలు, పైసా చెల్లించకుండా వైద్యాలు ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్‌కి అంతే లేదు. ఏమీ చేయకుండానే మీరు ఇన్ని తీసుకుంటుంటే... పనిచేసేవాడు ఎందుకు తీసుకోడు?? ఎందుకు తీసుకోకూడదు?? ఉద్యోగుల మీద ఏడవడం ఆపండి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 13, ఆగస్టు 2024






## మహేష్ ప్రశంసలు అందుకున్న 'కమిటీ కుర్రోళ్ళు'

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ఆగస్ట్ 9న వంశీ నందిపాటి విడుదల చేశారు. డిఫరెంట్ కంటెంట్‌తో ఇటు ఫ్యామిలీ ఆడియెన్స్, అటు యూత్‌ను ఆకట్టుకున్న ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. అలాగే బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. "కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలను విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.'కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..ఆదివారం కూడా ప్రేక్షకాదరణ పొందుతుందని, కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.



### చూపుతిప్పుకోలేని

## 'కంగువ' ధీరత్వం

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ ను రిలీజ్ చేశారు. మెస్మరైజింగ్ మేకింగ్ తో 'కంగువ' ట్రైలర్ ఆకట్టుకుంది.'కంగువ' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - ఒక అందమైన దీవిని పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. రహస్యాలెన్నో ఆ దీవిలో దాగిఉన్నాయి. యుద్ధాలు, ఆక్రమణలు చేస్తూ ఎదురొచ్చిన వారిని క్రూరంగా చంపే భయంకరమైన విలన్ గా బాబీ డియోల్ కనిపించారు. అతనే ఒక సైన్యం లాంటి కంగువ పాత్రలో సూర్య మేకోవర్, ఫెరోషియస్ పర్ ఫార్మెన్స్ ట్రైలర్ కు హైలైట్ గా నిలుస్తోంది. నాయకుడిగా తన వారిని కాపాడుకునేందుకు కంగువ చూపించే ధీరత్వం, చేసే సాహసోపేత పోరాటాలు చూపు తిప్పుకోలేకుండా ఉన్నాయి. భారీ నౌకలపై జరిగే యుద్ధ సన్నివేశాలు వరల్డ్ సినిమాను గుర్తుచేసేలా ఉన్నాయి. హై క్వాలిటీ విజువల్ ఎఫెక్టులు మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.






## "తంగలాన్" అన్ని ఎమోషన్స్ ఉన్న ఒక గుడ్ మూవీ - హీరో చియాన్ విక్రమ్

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈ రోజు విజయవాడలో "తంగలాన్" చిత్ర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లాడుతూ - మా "తంగలాన్" మూవీ ప్రమోషన్ కోసం విజయవాడ రావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ హోటల్ లో ఫుడ్ చాలా టేస్టీగా ఉంది. వీవీఐటీ కాలేజ్ విజిట్ చేశాం. అక్కడ స్టూడెంట్స్ ఎనర్జీ సర్ ప్రైజ్ చేసింది. తెలుగు ఆడియెన్స్ మంచి సినిమాకు ఎంతగా సపోర్ట్ చేస్తారో నాకు తెలుసు. నా 'అపరిచితుడు' సినిమా దేశంలోనే విజయవాడలో అత్యధిక రోజులు ఆడింది. మీ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఇదొక బ్యూటిఫుల్ అడ్వెంచరస్ మూవీ. డైరెక్టర్ రంజిత్ ఈ సినిమాను అందంగా రూపొందించాడు. తంగలాన్ ఒక మంచి సినిమా. మీరంతా ఎప్పుడెప్పుడు ఈ సినిమాను చూసి మీ రెస్పాన్స్ ఇస్తారా అని వెయిట్ చేస్తున్నాను. నా ఫేవరేట్ డైరెక్టర్ పా రంజిత్ గారితో ఈ మూవీ చేశాను. ప్రేక్షకులందరికీ నచ్చేలా అన్ని ఎమోషన్స్ తో రంజిత్ గారు ఈ సినిమాను తెరకెక్కించారు. ఒక కొత్త వరల్డ్ లోకి మిమ్మల్ని "తంగలాన్" సినిమా తీసుకెళ్తుంది. ఆగస్టు 15న తప్పకుండా థియేటర్స్‌లో చూడండి. అన్నారు.

## సెప్టెంబర్ 13న 'ఉత్సవం'



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా విడుదల కానుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.
ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, పాటలు చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేశాయి. 'ఉత్సవం' లవ్, ఎమోషన్స్, భావోద్వేగాలు వినోదంతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి. శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా' ఫస్ట్ సాంగ్ షూట్



స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ న్యూ మూవీ 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ సినిమాతో డైరెక్టర్ గా పరిచయమౌతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లావిష్ గా నిర్మిస్తున్న ఈ సినిమా మొదటి షెడ్యూల్‌లో కొన్ని టాకీ పార్ట్‌లతో పాటు పాటలను కూడా షూట్ చేస్తున్నారు. తాజాగా సిద్దూ జొన్నలగడ్డ, రాశి ఖన్నాలపై సినిమా మొదటి పాటను చిత్రీకరించడం ప్రారంభించారు. థమన్ స్కోర్ చేసిన చార్ట్‌బస్టర్ సాంగ్ కు కెకె లిరిక్స్ రాశారు. ఇటీవలే నా సామి రంగాతో దర్శకుడిగా పరిచయం అయిన విజయ్ బిన్నీ హ్యూజ్ సెట్‌లో చిత్రీకరిస్తున్న పాటకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాటకు సిద్ శ్రీరామ్ వోకల్స్ అందించనున్నారు. ఇది 30 రోజుల పాటు సాగే క్రూషియల్ షెడ్యూల్. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి మరో హీరోయిన్ గా నటిస్తుండగా, వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనున్నారు. సిద్దు జొన్నలగడ్డ తన పాత్ర కోసం స్టైలిష్ మేకోవర్ అయ్యారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ సినిమాని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు.

## "స్వాతంత్రం మా స్వాతంత్ర్యం" సాంగ్ లాంచ్ చేసిన తమ్మారెడ్డి

తన ఆహార విధానంతో ఆరోగ్య డైట్ స్థాపించి ఆహారం మాది ఆరోగ్యం మీది అనే నినాదంతో కొంతమంది డైటీషియన్స్ మరియు కొంతమంది డాక్టర్స్ ను కలుపుకొని కూరగాయలతో కొన్ని వంటకాలు కనిపెట్టి ఎంతోమందికి దీర్ఘకాలిక వ్యాధిల్ని తగ్గిస్తున్న లక్ష్మణ్ పూడి తను మాతృ సంస్థ ప్రజానాట్యమండలి రూపకల్పనలో ఎం శేషగిరి రచించిన పాటను శ్రీనివాస్ నందుల సంగీత సారధ్యంలో లక్ష్మణ్ పూడి గానం చేసినటువంటి స్వాతంత్రం మా స్వాతంత్ర్యం అనే పాటను దర్శక,నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఈరోజు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయ్యింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశం ఆర్థికంగా, టెక్నాలజీ పరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కానీ నిరక్షరాస్యత, పేదరికంలో చాలా కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ పరిస్థితులు అన్నిటిని దృష్టిలో పెట్టుకుని లక్ష్మణ్ పూడి గారు స్వాతంత్ర్యం మీద చేసిన సాంగ్ అద్భుతంగా ఉంది అన్నారు.
ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి గాయకుడు లక్ష్మణ్ పూడి మాట్లాడుతూ నేను కారులో వెళుతున్నప్పుడు సిగ్నల్స్ దగ్గర భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి,



స్వాతంత్ర్యం అంటే ఏమిటో తెలియదు. దేశంమీద ప్రేమతో ఇలాంటి నిరక్షరాస్యులను పాటతో మేల్కొల్పటానికి ఈ సాంగ్ చేయడం జరిగింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144